5th
39279

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

జనవరి 18, 2009

కథా నిలయం
శ్రీకాకుళం

అవనిపై అద్భుతం అమెజాన్ అరణ్యం

హ్యాపీబర్త్‌డే

(2009 జనవరి-18 నుంచి
2009 జనవరి-24 వరకు)

పి. ప్రత్యూష్
6సం॥, జనవరి-21
సరస్వతి-జమలయ్య
జవహర్ నగర్-హైదరాబాద్

నాయాబ్ తాజుద్దీన్
జనవరి
మున్నీరున్నిసాబేగం-యాకూబ్
పాష
డోర్నకల్-వరంగల్

బృహద్విని
జనవరి
సుధారాణి-కవీశ్వరాచారి
సంజీవ్‌నగర్-ఆదిలాబాద్

పి. సాయి భరద్వాజ్
జనవరి-18
శ్రీదేవి-చక్రవర్తి
కూకట్‌పల్లి-హైదరాబాద్

ఇ. సాయి లిఖిత
9సం॥, జనవరి-2000
రాజేశ్వరి-రమణ
లేక్యూ కాలనీ-నెల్లూరు

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీబర్త్‌డే, ప్రజాశక్తి
స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్,
హైదరాబాద్.

మనలో మాట

ఒక పంది.. కొంతమంది...



'పందిన్నైనా కాకపోతిని మంది మన్నన పొందగా

పక్షిన్నైనా కాకపోతిని కుక్షి మెండుగ నిండగా' అని ఎవరైనా అనుకుంటే మనం ఆశ్చర్యపోనక్కర్లేదు. అసలే సంక్షోభం రోజులివి. ధరలు కొండెక్కి కూచున్నాయి. ఉన్న ఉపాధికి ఎప్పుడు ఎసరొస్తుందో తెలీదు. ఈ పూట గడిస్తే చాలు అన్నట్టుగా సగటు మనిషి రోజులను నెట్టుకొస్తున్న దుస్థితి. ఈ తరుణంలో ఆ పందికి లభించిన గౌరవమర్యాదలూ, స్వాగత సత్కారాలను చూస్తే- 'సందులలో పందులవలె కాక మనదీ ఒక బతుకేనా?' అనిపించకమానదు.

పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతం అనే ఊళ్లో ఈ మధ్య జరిగిన ఉదంతం ఇది. ఆ ఊళ్లో ఓ పంది (ఈ మాట అక్కడంటే చెంపలు వాయించి, లెంపలు వేసుకొమ్మంటున్నారట భక్తులు!) అరగంటకోసారి పక్కనున్న గోదారిలో శుభ్రంగా స్నానం చేసి, ఒడ్డునున్న గుడి చుట్టూ ప్రదక్షిణలు చేయడం మొదలెట్టింది. 'ఆహా ఏమీ దీని దైవచింతన!' అని చూసినవాళ్లు తెగ ఆశ్చర్యపోయారు. దానికి ఫ్యాన్సుగా మారిపోయారు. దీంతో, పంది వరాహంగా హెూదా పొందింది. పూజలూ పునస్కారాలూ మొదలయ్యాయి. గతంలో దానిని ఛీఛీ అని చీదరించినవాళ్లు చేతులు జోడించారు. పళ్లూ ప్రసాదాలు అందించి భక్తిపారవశ్యంతో తిలకించారు. ఎందుకనో దానికి ప్రదక్షిణల ధ్యాస తప్ప ప్రసాదం ఊసు పట్టలేదు. అది దాని నిష్ఠాగరిష్ఠతకు నిదర్శనంగా భావించిన భక్తజనం- 'పందిని తాకిన చాలు అదే పదివేలు..' అనుకున్నారు. దానిని పట్టుకోవడానికీ, ముట్టుకోవడానికీ చాలా తాపత్రయపడ్డారు. పంది మాత్రం అవేం పట్టించుకోకుండా ఆలయం చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయింది. ఆఖరికి స్పృహతప్పి పడిపోయింది.

అప్పటికే వచ్చిన ప్రచారంతో వైద్యులు ఆగమేఘాలపై వచ్చి, పరిశీలించారు. పందిది భక్తిపారవశ్యం కాదని, 'తల తిరుగుడు రోగం' అని తేల్చి చెప్పారు! తరువాత విజయవాడ ప్రభుత్వ పశువుల ఆసుపత్రికి తరలించి, వారం రోజులపాటు వివిప వైద్యసేవలందించారు. ఎట్టకేలకు వరాహం తేరుకుంది. పరమానందభరితులైన భక్తజనం- దానిని పూలమాలలతో అలంకరించి, ఘనంగా ఊరేగించారు. అంగరంగ వైభవంగా ఆలయ ప్రాంగణానికి తోడ్కొని వచ్చారు. అక్కడ నిర్మించిన చక్కని కుటీరంలోకి శాస్త్రోక్తంగా ప్రవేశపెట్టారు. ఇది జరిగిన కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో మరోచోట- ఆలయం ధ్వజస్తంభంపై క్రమం తప్పకుండా వాలుతుందన్న కారణంతో గద్దకూ ఇలాంటి గౌరవాలే లభించాయి.

తెలుగునాట భక్తిరసం తెప్పలుగా పారుతోంది

డ్రైనేజీ స్కీములేక డేంజరుగా మారుతోంది! అన్న మాటలకు ఈ సన్నివేశాలు మచ్చుతునకలు.

ఇప్పుడు పందికి రోగం నయమైంది కాబట్టి- గుళ్లూగోపురాల చుట్టూ తిరగడం మానేసింది. తన పంది బతుకేదో తాను బతుకుతోంది!

కొస మరక : ఇంత గౌరవం పొందిన పంది యజమాని పేరు మానపట్టి అరుణ. పందుల పెంపకమే వారి వృత్తి. పందికోసం ఆమె కుటుంబసభ్యులు గుడివద్దకు వెళ్లబోతే- ఆలయంలోకి ప్రవేశించకూడదంటూ అడ్డుకున్నారట పెత్తందారులు.

బుర్ర చెడిన పందికి బ్రహ్మారథం పట్టిన జనం- సాటి మనుషులను కులంపేరిట అవమానించటమా? ఏమిటీ అమానుషం!? ఈ జబ్బు ఎప్పటికి నయమవుతుంది? మందు ఎక్కడ దొరుకుతుంది?

పందికొచ్చిన జబ్బు పేరు ఎన్‌సెఫలో మెనింజైటీస్ (మెదడువాపు) అని వైద్యులు నిర్ధారించారు. గుండ్రంగా తిరగడం, అయోమయంగా ప్రవర్తించడం ఈ రోగం లక్షణాలు. అధిక ఉష్ణోగ్రతను పంది తట్టుకోలేదు. అందుకనే తరచూ బురదలో దొర్లాడి, శరీరాన్ని చల్లబర్చుకుంటుందట!

ఈ సంచికలో....

టపా ... 2
విజ్ఞాన వీచిక ... 3
క్రైమ్ కథ ... 4
మంచి పుస్తకం ... 8
రుచి ... 9
కథ ... 10
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14
మనసా తెలుసా ... 17
చూద్దామా ... 18
సలహాలు ... 22
కొత్త పుస్తకాలు ... 24

ఇంకా...

కొత్త అవతారం... 6

తెలుసుకుందామా ... 20

అమెరికా బుడ్డోళ్ల ఆలనాపాలనా చూసే నానీ

ఆరోగ్యం ...21

ఆరోగ్యకరమైన ఆహారమే తీసుకుంటున్నామా!

కవిత్వమ్ ... 23

పోరుగల్లు



ఆశ...

ఈవారం మనలో మాట 'ఆశల పల్లకి' నాకు ఎంతగానో నచ్చింది. ఏ రాజకీయ నాయకుడు ఏం కోరుకుంటాడు? వారిని అందలమెక్కించే సామాన్య మానవుడు ఏం కోరుకుంటాడు? అనేది వారి మనసులోకి దూరి చూసినట్టు చక్కగా చెప్పారు. వీరు కింగ్ మేకర్లే గానీ వారు పడే పాట్లు అనంతమని చక్కగా చెప్పారు. రచయితకు అభినందనలు. అదే విధంగా ప్రతి వారం ఇలాగే మీరు చక్కటి మాటలు చెప్పాలని, మేం చదవాలని కోరుకుంటున్నాం. కొత్త సంవత్సరం సందర్భంగా ఇదీ మా ఆశ.

మాధవరావు, ఆదిలాబాద్.

కంటతడి పెట్టించిన అమెరికా అమ్మాయి

అమ్మ...నాన్న... అమెరికా అమ్మాయి చదివాం. అది చదువుతుంటే నాకైతే రెండు చోట్ల కళ్లు చెమర్చాయి. అంత హృద్యంగా వుంది కథనం. పేదరికం కారణంగా కడుపున పుట్టిన పిల్లలను కూడా కాదనుకోవాల్సి వస్తుందనేది ఎంత నిజమో తెలిసింది. అయితే ఆ అమ్మాయి మాత్రం అమెరికాలో వున్నా... కన్నవారిని కలుసుకోవడానికి పడిన ఆరాటం చూస్తే గర్వంగా అనిపించింది. ఇలాంటి కూతురును కన్నవారి జన్మ ధన్యమైందికదా అనిపించింది. ఈవారం కుసుమకుమారి గారి సన్మానం కథ చదివించింది. ఒక కళాకారిణి నిజ జీవితం ఎంత దయనీయంగా వుంటుందో చక్కగా చెప్పారు రచయిత. పైగా రామ్‌గోపాల్ వంటి మేకవన్నె పులులకు చక్కటి గుణపాఠం చెప్పారు. కథ బావుంది. ప్రతి వారం మంచిమంచి కథలు వేయాలని మా కోరిక.

వనజ, తాండూరు.

కవర్ కథ అదిరెనులే..

అగ్రరాజ్యంలో అభాగ్యులు చాలా బావుంది. నిన్నమొన్నటిదాకా తనకు ఎదురులేదని మీసం మెలివేసిన అమెరికా ఇప్పుడు సంక్షోభంలో పడి ఎలా గిజగిజలాడుతోందో చక్కగా చెప్పారు. అక్కడ నిరుద్యోగం, పేదరికం, పెళ్లి ఖర్చు పడిపోవడం, ఆకలి.. రోదన చదివి కాస్త బాధపడ్డాం. కాస్త ఆనందపడ్డాం. ఇంతలోనే ఒకటి అనిపించింది. అదేంటంటే... ఎప్పటికైనా ఈ సమస్యలన్నిటికీ సోషలిజమే పరిష్కారమని. నిజమేకదా!

క్రాంతి కుమార్, విశాఖ.

అబ్బురపరచిన ఫతేపూర్ సిక్రీ

కిచిడి, పచ్చి పులుసు మంచి రుచికరమైన వంటకాలు. ఫతేపూర్‌సిక్రీ సమాచారం అబ్బురపరచింది. శ్వేత జంతువులు హాయిగా ఉన్నాయి. ఎవరి ఆశలు వారికి పల్లవిస్తాయి. భవిష్యత్ ఎవరికీ తెలియదు. సోనాలిబింద్రే చిన్నప్పుడు కూడా బాగుంది. చక్కటి క్యాలెండరు అందింది.

వాస్తు రామచంద్ర, రాంజీ నగర్, నెల్లూరు.

అందుకే కాపిటలిజం వద్దు

అట్టమీది కథ సందేశాత్మకంగా వుంది. అట్టమీద వున్నది కథ కాదు. ఇప్పటి వరకు గొప్పలు చెప్పుకొనే అమెరికా ప్రజల దీనపరిస్థితికి అద్దం పట్టింది. చాలా మందికి గుణపాఠం. ఆర్థిక మాంద్యంలో పెట్టుబడిదారీ సమాజం కుప్పకూలిపోతున్నది. హత్యలు ఆత్మహత్యలు, హింస, కిడ్నాపులు పెరుగుతున్నాయి. పెట్టుబడిదారీ సమాజంపై చాలామందికి భ్రమలున్నాయి. నిరుద్యోగుల సంఖ్యా విపరీతంగా పెరుగుతోంది. అందుకే సోషలిస్ట్ వ్యవస్థ కోసం మార్క్సిస్టు ఆలోచనాపరులు కృషి చేస్తున్నారు.

టి. శ్రీరామమూర్తి, గాజువాక, విశాఖ.

చక్కటి వివరాలందించిన ఆరోగ్యం

4-1-09 స్నేహలో ఆశల పల్లకి అంటూ కొత్త సంవత్సరంలో వైఎస్. రాజశేఖర రెడ్డి ఆశను, ఆర్థిక మంత్రి రోశయ్య ఆశను, చిరంజీవి, చంద్రబాబు ఆశలను కూడా ఆశల పల్లకిగా ముచ్చటించిన తీరు బావుంది. చక్కని సత్యాలను "మనలో మాట" శీర్షిక ద్వారా తెలియజేస్తున్న తీరు బాగుంది. ఏ పరిశోధన జరిగినా మానవాళికి ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో ఉపయోగపడడమే ముఖ్య ఉద్దేశం అంటూ బిగ్‌బ్యాంగ్ గురించి శాస్త్రవేత్తలు ఎంత చెప్పినా వినకుండా తెలిసీతెలియని ప్రజల మాటలకే చోటిచ్చి, ఆందోళన చెందిన ప్రజలకు ఇది ఒక శుభవార్త లాంటిది. జపాన్ శాస్త్రవేత్తలు చనిపోయిన ఎలుక నుండి క్లోనింగ్ ప్రక్రియలో 13 ఎలుకలను పుట్టించడం గత సంవత్సరమే జరిగింది. ఇప్పటికే

అంతరించిపోతున్న జీవులకు తిరిగి ప్రాణ ప్రతిష్ఠ చేయగల అవకాశాలు మెరుగయ్యాయనుకోవచ్చు. విజ్ఞాన విజయం అంటూ అద్భుతాలను చక్కగా వివరించిన తీరు బాగుంది. ఆరోగ్యంలో చిన్నపిల్లల్లో వచ్చే వ్యాధుల నివారణ ఎలా? అతిసార వ్యాధికారక క్రిములు, గమనించాల్సిన లక్షణాలు, అతిసారవ్యాధి నివారణ, ఉబ్బసం, ఎందుకు వస్తుంది? నివారణా మార్గాలు, గొంతు, శ్వాసకోశవ్యాధులు, న్యుమోనియా చికిత్సల గురించి డాక్టర్‌శ్రీకాంత్‌గారు చాలా చక్కగా వివరించారు. ఆయనకు నా నమస్సులు. అగ్రరాజ్యంలో అభాగ్యులు అంటూ...అమెరికా యువత ఆందోళనలను, ఉపాధి కోసం వారు పడుతున్న పాట్లను బాగా తెలియజేశారు. బిల్లు చూస్తే గొల్లుమనాల్సిందే అంటూ అమెరికాలో పెరిగిపోయిన వైద్య ఖర్చుల గురించి చక్కగా తెలిపారు. ఈ కథనాన్ని అందరికీ అర్థమయ్యేరీతిలో అందించిన ఎం కోటేశ్వరరావుగారికి ధన్యవాదాలు.

కర్రా వరప్రసాద్, యలమర్రు.



విజ్ఞాన వీచిక

కార్బన్‌డయాక్సైడ్‌ని పీల్చుకునే శిలలు

యాజీవ్

> **శిలలను కాస్త తొలిచి అక్కడక్కడ పగుళ్లు సృష్టిస్తే మరింత ఎక్కువ కార్బన్‌డయాక్సైడ్ పీల్చుకునేలా చేయవచ్చని అంటున్నారు. రాయిని తొలచడం వల్ల ఆ శిలలు సుమారు లక్ష రెట్లు ఎక్కువగా కార్బన్‌డయాక్సైడ్‌ని ఆకర్షిస్తాయి. మానవులు ఏటా దాదాపు 30-35 బిలియన్ టన్నుల కార్బన్‌డయాక్సైడ్‌ని వాతావరణంలోకి విడుదల చేస్తున్నారు. దాదాపు 5కిమీటర్ల లోతులో ఉండే ఒమానీ ఎడారిలో పెరిడోటైట్ శిలలు దాదాపు 4 బిలియన్ టన్నుల కార్బన్‌డయాక్సైడ్‌ని పీల్చుకుంటున్నాయి. మరి ఆ శిలలు సర్వత్రా వ్యాపించి వుంటే మనకి కార్బన్‌డయాక్సైడ్ సమస్యే ఉండేది కాదు.**

వాతావరణంలో నిత్యం పేరుకుంటున్న కార్బన్‌డయాక్సైడ్ ఎన్నో రకాల సమస్యలను సృష్టిస్తూ గ్లోబల్ వార్మింగ్‌కి కారణమౌతోంది. అలా అధికమౌతోన్న కార్బన్‌డయాక్సైడ్‌కు కారణాలు చాలానే వున్నాయి. కానీ దానిని తగ్గించడానికి మార్గాలే అంతగా ఫలవంతంగా కనిపించడం లేదు. ప్రపంచంలో ఎవరూ పరిశ్రమలు మూయడానికీ, వాహనాలు వాడటం మానేయడానికీ సుముఖంగా లేరు. కాబట్టి నిత్యం దహనమయ్యే శిలాజ ఇంధనాలు కార్బన్‌డయాక్సైడ్ వాయువుని విడుదల చేస్తూనేవున్నాయి. మరోపక్క అటువంటి వాడకం, చర్యలు తగ్గకపోగా మరింత పెరుగుతున్నాయి. కారణం, పెరుగుతున్న జనాభా, దాని అవసరాలు. ఇంకో పక్క జనాభానీ, జనాల అవసరాలనీ తీర్చుకోవడానికి అడవులను చదును చేసి ఆక్రమించుకుంటున్నారు. దాంతో కార్బన్‌డయాక్సైడ్‌ని సహజంగా పీల్చుకునే చెట్లు తగ్గిపోవడం మొదలెట్టాయి. కర్బుడి చావుకి కారణాల్లాగా వాతావరణంలో పేరుకుంటున్న కార్బన్‌డాయాక్సైడ్‌కీ అనేక కారణాలున్నాయి.

కార్బన్‌యాక్సైడ్‌ని వాతావరణంలోంచి తగ్గించడానికి ఆ వాయువుని భూగర్భంలోకి పంపించడం ఒక పద్ధతి. కొన్నిసార్లు పాత చమురు బావుల్లోకి కూడా ఆ వాయువుని పంపించడం జరుగుతుంది. అయితే ఈ హరితగృహ వాయువుని పీల్చుకునే శిలలున్నాయని తాజా పరిశోధన తెలియచేస్తోంది. 'పెరిడోటైట్' అనే ఈ శిలలు సాధారణంగా భోగోళపు రెండవ పొర (క్రస్ట్ తరువాత వుండే మాంటిల్) లో వుంటాయి. అంటే దాదాపు 20 కిమీ లోతులో వుంటాయన్నమాట. కానీ కొన్ని భూపొరల కదలికల వల్ల మరింత పైకి తేలే అవకాశం కూడా వుంది. ఒమానీ ఎడారిలో ఇవి ఏకంగా భూమి పైకే కనిపిస్తాయని వీటికి పరిశోధించిన కొలంబియా విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పెరిడోటైట్ కార్బన్‌డయాక్సైడ్‌తో చర్యనొంది సున్నపురాయిగానూ, పాలరాయిగానూ మారుతుందని చాలా కాలం క్రితమే శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఈ చర్య త్వరితంగా జరుగుతుంది. ఈ కారణం వలన ఈ రాయిని గనక పొడి చేసి పరిశ్రమలకు తరలిస్తే అక్కడ కార్బన్‌యాక్సైడ్‌ని పీల్చుకోవడానికి ఆ పొడిని వాడవచ్చని కొందరు ప్రతిపాదించారు. కానీ ఈ రాళ్లను పొడిచేయడం ఖర్చు, శ్రమతో కూడుకున్నపని. దానిని తరలించడం మరోపని. ఈ చర్యలన్నిటివల్ల మరింత కార్బన్‌డయాక్సైడ్ విడుదలయ్యే అవకాశముంది.

కాబట్టి ఈ ప్రతిపాదనను పక్కనబెట్టారు.కార్బన్‌డయాక్సైడ్ ఉత్పన్నయ్యే ప్రదేశం నుండి నేరుగా పెరిడోటైట్ వున్న చోటికి భూగర్భంలోకి పంపించడం వల్ల లాభం చేకురుతుందని తాజాగా ప్రదిపాదించారు. ఒమానీ ఎడారిలోని పెరిడోటైట్ శిలలు అనూహ్యమైన అధిక మోతాదులో ఏటా కార్బన్‌డయాక్సైడ్‌ను పీల్చుకుంటాయని నిరూపించారు కూడా. ఒకవేళ శిలలను కాస్త తొలిచి అక్కడక్కడ పగుళ్లు సృష్టిస్తే మరింత ఎక్కువ కార్బన్‌డయాక్సైడ్ పీల్చుకునేలా చేయవచ్చని అంటున్నారు. రాయిని తొలచడం వల్ల ఆ శిలలు సుమారు లక్ష రెట్లు ఎక్కువగా కార్బన్‌డయాక్సైడ్‌ని ఆకర్షిస్తాయి. మానవులు ఏటా దాదాపు 30-35 బిలియన్ టన్నుల కార్బన్‌డయాక్సైడ్‌ని వాతావరణంలోకి విడుదల చేస్తున్నారు. దాదాపు 5కిమీటర్ల లోతులో ఉండే ఒమానీ ఎడారిలో పెరిడోటైట్ శిలలు దాదాపు 4 బిలియన్ టన్నుల కార్బన్‌డయాక్సైడ్‌ని పీల్చుకుంటున్నాయి. మరి ఆ శిలలు సర్వత్రా వ్యాపించి వుంటే మనకు కార్బన్‌డయాక్సైడ్ సమస్యే ఉండేది కాదు. కానీ అవి పసిఫిక్ ద్వీపాలలోనూ, గ్రీకు తీరాలలోనూ, అమెరికాలోనూ అక్కడక్కడా వున్నాయి.

ప్రస్తుతం అటువంటి శిలల నిక్షేపాల కోసం అధ్యయనాలూ, అన్వేషణలూ జరుగుతున్నాయి. ప్రస్తుతానికి పెరిడోటైట్ శిలలే కార్బన్‌డయాక్సైడ్‌ను పీల్చుకునే శక్తిని



కలిగివున్నట్లు నిర్ధారణ జరిగినా మరిన్ని రకాల శిలలకీ ఈ లక్షణం వుండవచ్చని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. అటువంటి లక్షణం అగ్నిపర్వతాల నుండి వచ్చిన శిల పదార్ధంలో కూడా వుంటుందని. ఐస్‌లాండ్‌లో పరిశోధిస్తున్నారు కూడా.

విజ్ఞానశాస్త్రం బహు విచిత్రమైనది దాని ఫలితాల పర్యవసానాలు చెడుగా పరిణమిస్తే వాటిని సరిదిద్దేందుకు మరిన్ని శాస్త్రీయ పద్ధతులు అవసరమౌతున్నాయి. మనం చేసిన తప్పిదాలను సరిదిద్దడానికి కొత్త పద్ధతులను కనిపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాం సరే-అసలు తప్పులు చేయడం మానే ప్రయత్నాలు మాత్రం చేయడంలేదు. మానవుడు బహు విచిత్రమైన జీవే!

క్రైమ్ కథ

యర్నాగుల సుధాకరరావు

పత్రికల్లో 'వాంటెడ్ అమ్యూనిషన్' అనే చిన్న ప్రకటన పోలీసుల దృష్టిలో పడింది. ఎవరో ఆయుధాన్ని కోరుతూ ప్రకటన ఇచ్చారు.రివాల్వర్ అవసరం ఎందుకు వచ్చిందో తెలుసుకోండి. సెల్‌నెంబర్ ఆప్రకటనలో ఇవ్వబడింది. కనుక చాలా త్వరగా వివరాలు తెలపాల్సిందిగా కోరారు పైఅధికారులు. ఇన్‌స్పెక్టర్లు వెంటనే రంగంలోకి దిగారు. వారిలో డిటెక్టివ్ స్వరూప్ కూడా ఉన్నాడు. అతడు ఆసెల్‌కు రింగ్‌చేశాడు

"మిస్టర్ స్వరూప్, నావివరాల కోసం నీవు ఇలా రింగ్ ఇచ్చావు. ఈరోజు ఖచ్చితంగా రివాల్వర్ కొనుగోలుచేస్తాను. అందులో రాజీలేదు. అప్పుడే తుపాకులు అమ్మేపార్టీలు లైన్‌లో ఉన్నారు" చెప్పాడు ఆగంతకుడు.

ఏపోలీస్ అధికారి ఫోన్‌చేసినా సెల్‌కాలర్‌లో వారిపేరు చూడగానే వారిని పేరుతో పలకరించి మీతో ఇప్పుడు నేను మాట్లాడను. నాతో ఒకడు రివాల్వర్ చూపించి రేటు మాట్లాడుతున్నాడు.కొన్ని సెకెన్లలో కొనడం అయి పోతుంది. రేపు ఉదయానికి మర్డర్ జరిగిపోతుంది.అనవసరంగా నాకు ఫోన్‌చేసి విసిగించకండి. నేను చాలాషార్పుగా కదులు తుంటాను. లేకుంటే కరడుకట్టిన నేరస్థుడుగా చెలామణి కాలేను కదా ఏమంటావు?" ఓపిగ్గా అందరికి ఇలానే ఏమాత్రం బెదరకుండా చెప్పసాగాడు.

స్వరూప్ సెల్‌లో అడిగాడు. "ఇన్ని విషయాలు బోళాగా చెబుతున్నావు. నీచేతిలో చచ్చేవాడి పేరు చెప్పవా? నీవు చెప్పిచేసే ఘరానా నేరస్థుడివిలా ఉన్నావు" అని మెచ్చుకోలుగా అడిగాడు.

"స్వరూప్, ఎంతచక్కగా 'క్లూ' లాగుతున్నావు. సరే నీపరిశోధనను ఎందుకు కాదనాలి. ఎవరికి చెప్పకు. సరిగ్గా నేను హత్యచేసేముందు ఒకగంట వ్యవధిలో నీచెవిలో వేస్తాను. అప్పుడు నువ్వు, నీపటాలం ఆఘమేఘాలమీద వచ్చినా నన్ను పట్టుకోలేరు. శవాన్ని తీసుకుపోయి పోస్టుమార్టమ్ చేసుకుని మీదర్యాప్తులో మీకుక్కలు మీరు చాలా హైరానా పడిపోయినా నేను మాత్రం దొరకను. రివాల్వర్‌లో గుళ్లు నింపుతున్నాను. ఇది జపాన్ లేటెస్టు మోడల్, భలేగుంది చూస్తుంటే. రోడ్డుమీదకు పరుగెత్తుకుని పోయి కన్పించిన వాడిని వేసేయ్యాలనిపిస్తోంది" అని నవ్వాడు.

"నీకేమైనా పిచ్చా? నీకు మానవత్వం లేదా?"

"ఉంది, నా మానవత్వం నాకు అన్నం పెట్టదు. నిద్రపోయేముందు విస్కీ పోయదు? ఇవన్నీ వదులుకోలేను. నా రివాల్వర్‌తో స్వైరవిహారం చేసుకుంటూ పోవాలి. ఇక స్విచ్‌ఆఫ్ చేస్తాను."

సరిగ్గా రాత్రి11-30 అయ్యింది. స్వరూప్ సెల్ మోగింది. ఆత్రంగా చెవికి అదుముకున్నాడు. అటునుంచి ఆగంతకుడు నవ్వాడు."నాగురించి చాలా వివరాలు సేకరించినట్టున్నావు. నాసెల్‌ను నీవు ఎంక్వయిరీ చేయించి దాని మీద నిఘా వేయించావు. నన్ను పట్టుకోవడానికి నీవంతు చాలా ప్రయత్నాలు చేశావు. చెప్పానుగా నేను దొరకను.ఇక నాచేతిలో ఈరోజుచచ్చేది ఎవరో తెలుసా? సరిగ్గా చావబోయేవాడింటి ముందుండే నీకు ఫోన్‌చేస్తున్నాను. ఇదిగో లోపలకి

పథకం

"స్వరూప్, ఎంతచక్కగా 'క్లూ' లాగుతున్నావు. సరే నీపరిశోధనను ఎందుకు కాదనాలి. ఎవరికి చెప్పకు. సరిగ్గా నేను హత్యచేసేముందు ఒకగంట వ్యవధిలో నీచెవిలో వేస్తాను. అప్పుడు నువ్వు, నీపటాలం ఆఘమేఘాలమీద వచ్చినా నన్ను పట్టుకోలేరు. శవాన్ని తీసుకుపోయి పోస్టుమార్టమ్ చేసుకుని మీదర్యాప్తులో మీకుక్కలు మీరు చాలా హైరానా పడిపోయినా నేను మాత్రం దొరకను. రివాల్వర్‌లో గుళ్లు నింపుతున్నాను. ఇది జపాన్ లేటెస్టు మోడల్. భలేగుంది చూస్తుంటే . రోడ్డుమీదకు పరుగెత్తుకుని పోయి కన్పించిన వాడిని వేసేయ్యాలని పిస్తోంది" అని నవ్వాడు.

వెడుతున్నాను. వాడు పీకలవరకు తాగి బెడ్‌రూమ్‌లో జోగుతున్నాడు. రివాల్వర్ తీశాను. వాడి గేటు దాటేశాను. లోపలకు వెడుతున్నాను"

"నీకు నిజంగా పిచ్చెలా ఉంది. చంపేముందు చెబుతాను అని లైవ్‌ప్రోగ్రామ్ స్టార్ట్‌చేశావు. ఎక్కడనుంచి మాట్లాడుతున్నావు. ఎవరిని చంపుతున్నావు" అరిచాడు స్వరూప్.

ఆగంతకుడు నవ్వి "మర్డర్‌ను లైవ్ చేసి పోలీసులకు విన్పించిన వాడిని నేనేకదూ. అన్నట్లు బెడ్‌రూమ్‌లోకి ఎంటర్ అయిపోయాను. ఇంట్లో బలిపశువుగాడు తప్ప వేరెవ్వరూలేరు. వాడి తలకు పాయింట్ చేశాను. షూట్ చేస్తున్నాను. చెవులు రిక్కించి విను రివాల్వర్ పేలినశబ్దం. ఎలా ఉంది? ఇక హతుడు అడ్రసు నీకు ఎస్.ఎమ్.ఎస్ చేస్తున్నాను. ఆప్రకారం ఫాలో అయిపో!"చెప్పి సెల్ ఆపేశాడు.

సెల్‌లో మెసేజ్ వచ్చింది వెంటనే స్వరూప్ కారు ఎక్కాడు. ఆవెనుకనే మరిన్ని వాహనాలు బయల్దేరాయి. జనాలు లేని రోడ్డుమీద స్పీడుగా సాగాయి. చిరునామాకు చేరుకున్నారు. రాజకీయ నాయకుని పర్సనల్ సెక్రటరీ స్వంతింటిలో చనిపోయాడు. నేలమీద ఒకనోట్లకట్ట కన్పించింది. బీరువా ఖాళీ అయ్యింది. రాజకీయనాయకునికి రింగ్ చేశారు. అతడు ఫోన్‌లోనే నెత్తినోరు బాదుకున్నాడు. రానున్న ఎలక్షన్లకోసం ఫండ్సు రాత్రంతా కలక్టుచేశాడు.కనీసం పాతిక లక్షలుంటుంది. వస్తున్నాను" అంటూనే హంతకుడుని పట్టుకోమని అరిచిచెప్పాడు.

"సార్ ఈఇంటివెనుక మరో శవంఉంది. హంతకుడు మరో హత్య కూడా చేసినట్టున్నాడు" అరిచాడు కానిస్టేబుల్.అంతా అటువైపు పరుగెత్తారు.

స్వరూప్ వెంటనే ఆ శవం జేబులు వెతికాడు. సెల్ దొరికింది. దాన్ని తెరిచాడు.అదే సెల్‌నెంబర్ ఇంతవరకు పోలీసులతో ఆడుకున్న వ్యక్తిదే. అంటే ఇతడు సెక్రటరిని హత్యచేసి దోచుకుని పారిపోతుండగా వేరేవాడు ఇతన్ని చంపి పారిపోయాడా? అయిఉండొచ్చు" అని ప్రాథమికంగా ఊహించాడు. ఒక్కసారి తాను మర్డర్‌లైవ్‌ను గుర్తుకు తెచ్చుకున్నాడు. ఒకసారి రివాల్వర్ పేలడం విన్నాడు. ఆ వెంటనే ఏదో తొట్రుపాటు కన్పించింది. డోర్ విసురుగా తెరవడం వంటివి బహుశా అతడిని వేరే వ్యక్తినీడలా వెంటాడి ఉంటాడు. కన్పించకపోయేసరికి బీరువాలో నోట్లను బ్యాగ్‌లో సర్దుకుని బయటపడ్డాడు. అక్కడే పొంచి ఉన్న నీడలాంటి మరొకడు కాల్చిచంపి ఆబ్యాగ్‌తో పారిపోయాడు" అని మొత్తం స్వరూప్ హత్యలతీరును తనకుతానే ఊహించి కొలిక్కితెచ్చాడు. ఆవెంటనే పోలీసులు అర్ధరాత్రివేళ రోడ్డుమీద పోయే వాహనాలను, రైళ్లను వదలకుండా వెతికారు. తెల్లవారుజామున బికనీర్ ఎక్స్‌ప్రెస్‌లో ఆగంతకుడు పట్టులో పిట్టలా దొరికిపోయాడు. పోలీసులు అతడిని ఇంటరాగేషన్ చేసి మొత్తం కక్కించారు. అతడిపేరు రజ్జూభయ్యా. పోలియో వలన కుంటుతూ నడుస్తాడు. అయినా కరడుకట్టిన నేరగాడు. దాదా తల్వార్ వద్ద పనిచేసేవాడు. తల్వార్ హత్యలు గాని దోపిడీలుగాని ఏదైనా ఒంటరిగా చేస్తాడు. తనవద్ద పనిచేసేవారిని కూడా తోడుగా తీసుకుపోడు. పోలీసులకు లైవ్‌లో తాను చేయబోయే హత్య గురించి చెప్పడం చాటుగా విన్నాక ఎలాగైనా తల్వార్‌ను ఫాలోచేయాలనుకున్నాడు. అలాచేశాడు. సెక్రటరీని చంపి డబ్బు బ్యాగ్‌లో సర్దుకుని బయటికి వస్తుండగా దాదాను చంపి ఆడబ్బుతో పారిపోయాడు.ఇదీ అసలు కథ. దాదాతల్వార్‌కు పోలీసులంటే చాలాగుర్రుగా ఉండేది. పలుమార్లు అతడు పోలీసులకు చిక్కిపోయినందున వారికి తానేంటో చూపాలనుకునేవాడు. చెప్పి చేద్దామని ఆశపడ్డాడు. తీరా పోలీసుల వలకు అతడు చిక్కలేదు. తనవద్ద పనిచేసే కుంటి రజ్జూభయ్యా చేతిలో చచ్చిపోయాడు. ఇలాఉంటాయి. ఉత్తరాది దాదాలు, గూండాలు కథనాలు.

ఇంతకు ముందు ఎప్పుడూ లేనిస్పె షల్ ఆఫర్

ఈ అద్భుత అవకాశం 2500 మందికి మాత్రమే.

రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.200/- లకే

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1		డివిజన్-2		డివిజన్-3		ఇవన్నీ
రూ.130/-	+	రూ.170/-	+	రూ.210/-	=	రూ.200/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ. 130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 210/-

4 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ
(4 ఇన్ 1 పాకెట్ సైజులో)

1. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
2. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
3. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
4. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ, డైరీ సైజు 12 cm X 17.5 cm లోనూ (ఆఫ్‌సెట్ మల్టీకలర్ కవర్‌తో) ఉంటాయి. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ సంవత్సరానికి క్రొత్త డైరీగా ఉపయోగించుకునే విధంగా ప్రత్యేకంగా రూపొందించబడిన డైరీ. ఈ కోర్స్ తరువాత కూడా కొన్ని కోర్స్‌లు కలవు. వాటిని మీకు నియమిత నామ మాత్రపు ఫీజుతో పంపడం జరుగుతుంది.

కొత్త సంవత్సర కానుక



STUDENTS' ENGLISH INSTITUTE

Post Bag No. 8569,
New No. 203,(D) Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు, ఒక డైరీ మరియు 4 ఉచిత పుస్తకాలు ఇవన్నీ కలిపి కేవలం రూ. 200/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్సును పంపుటకు వీలుపడదు)

4734

స్పెషల్ ఆఫర్ కూపన్.

Name: ....

Address: ....

....

.... Pincode: [ ][ ][ ][ ][ ][ ][ ]

కొత్త అవతారం

శాంతి సుందరరాజన్... ఈ పేరు ఇటీవల అంతగా వినిపించడం లేదు. కానీ రెండేళ్ల క్రితం ఆమె పేరు పత్రికల్లో పతాకస్థాయిలో చోటుచేసుకుంది. చేతికొచ్చిన పతకాన్ని ఒలింపిక్ అసోసియేషన్ ఆఫ్ ఆసియా అధికారులు వెనక్కి తీసేసుకున్నారు... ఆమె 'మహిళ' కాదని... ఆమెలో 'పురుష' లక్షణాలున్నాయని లింగనిర్ధారణ పరీక్షల్లో తేల్చారు. ఆ సమయంలో ఆమె అనుభవించిన వేదన వర్ణనాతీతం. పతకం కోల్పోయిన బాధకంటే తన స్త్రీత్వంపై వచ్చిన అనుమానమే ఆమెను ఎక్కువగా కృంగదీసింది. ఆత్మహత్యకు కూడా ప్రయత్నించింది. కోమాలోకి వెళ్లిన శాంతి అదృష్టవశాత్తు మృత్యుముఖం నుండి బయటపడింది. ఈ దశలో తమిళనాడు ప్రభుత్వం అందించిన సహకారంతో కోచ్‌గా తన క్రీడా జీవితంలో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది.



- సుమేరా ఫిర్దోస్

తమిళనాడులోని పుదుకొట్టాయి అనే కుగ్రామానికి చెందిన శాంతి బాల్యమంతా కడు పేదరికంలోనే గడిచింది. తల్లిదండ్రులు ఇటుకలు మోసే కూలీలు. శాంతితో సహా ఐదుగురు సంతానాన్ని పోషించడం వారికి భారంగా మారింది. దీంతో కొడుకులను చదివించేందుకు పెద్దకూతురైన శాంతిని కూలికి పంపారు. చదవాలనే తపన ఒకవైపు, తనకిష్టమైన రన్నింగ్ ప్రాక్టీసు చేయాలనే కోరిక మరోవైపు లాగుతున్నప్పటికీ తల్లిదండ్రుల మాట కాదనలేక బాలకార్మికురాలి అవతారమెత్తింది. అయినా సమయం చిక్కినప్పుడల్లా ఆమె రన్నింగ్ ప్రాక్టీసును మాత్రం వీడలేదు. దేశవాళీ టోర్నీల్లో ఆమె అసమాన ప్రతిభ కనబర్చడంతో దోహా ఆసియన్ గేమ్స్‌కు వెళ్లే అవకాశాన్ని చేజిక్కించుకుంది. 2006 డిసెంబర్‌లో జరిగిన గేమ్స్‌లో ఆమె రజిత పతకాన్ని సాధించింది. 800 మీటర్ల ఈవెంట్‌ను రెండు నిమిషాల 3.16 సెకన్లలో పూర్తిచేసి రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ ఒక విషయాన్ని మనం తప్పక చెప్పుకోవాల్సి వుంది. తమ కుమార్తె అంతర్జాతీయ పోటీలో పాల్గొని ప్రదర్శించిన ప్రతిభాపాటవాలను ప్రపంచమంతా టీవీలో చూసి చప్పట్లు చరుస్తున్నా శాంతి కన్నవారికి మాత్రం ఆ అదృష్టం దక్కలేదు. మరి ఇంట్లో టీవీ వుంటే కదా చూడడానికి. అంతేనా! విజయం సాధించిన శాంతిని అభినందించడానికి ఫోన్ కూడా లేదు. ఇరుగుపొరుగు దగ్గర ఫోన్ అడిగి తీసుకుని కుమార్తెతో తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఇక్కడివరకు అంతా సజావుగానే సాగింది. అయితే ఇక్కడే చిన్న ట్విస్ట్. దోహాలో జరిపిన లింగ నిర్ధారణ పరీక్షల్లో ఆమెలో పురుష లక్షణాలున్నాయని ఆసియా ఒలింపిక్ అసోసియేషన్ అధికారులు పతకాన్ని వెనక్కి తీసుకున్నారు. ఫలితంగా అంతర్జాతీయ పతకం సాధించాలన్న తన జీవిత కోరిక కలగానే మిగిలింది. అయితే తన సొంత రాష్ట్రం తమిళనాడు ప్రభుత్వం అండగా నిలవడంతో అంత ఆవేదనలోనూ ఆమెకు ఊరట లభించినట్లయింది. కుగ్రామానికి చెందిన కూలీ కుటుంబం నుండి ట్రాక్‌పై వెలుగులు విరజిమ్మిన ఈ పేద అథ్లెట్‌కు కష్ట సమయంలో తమిళనాడు ప్రభుత్వం 15 లక్షల రూపాయలిచ్చి సత్కరించింది.



ప్రభుత్వం ఆదుకున్నా సామాజికంగా శాంతి ఒంటరిదైంది. తమ పెద్ద కూతురుకు జరిగిన ఈ అవమానాన్ని చూసి సుందరరాజన్, మణిమేఖలై దంపతులు తల్లడిల్లారు. తర్వాత శాంతి ఆత్మహత్యకు కూడా ప్రయత్నించింది. ఎంత పెద్ద గాయాన్నయినా కాలమే మాన్పుతుందన్నట్లు... రెండేళ్ల తర్వాత అంతర్జాతీయ స్థాయిలో మళ్లీ తన సత్తా చాటేందుకు ఉద్యుక్తురాలవుతోంది. చీకటి తర్వాత వెలుగు ఉంటుందనేందుకు ఈమె జీవితమే నిదర్శనం. తాను చీకట్లో కొట్టుకుపోయే రకం కాదని

బయోడేటా

పేరు : శాంతి సుందరరాజన్
జననం : 17-4-1981
ఈవెంట్ : రన్నింగ్ (800 మీ, 1500 మీ, 3000 మీ. స్టీపుల్ చేజ్)
పర్సనల్ బెస్ట్ : 2:06.07
(800మీ. -పాటియాలా)

కీలక ఘట్టాలు

డిసెంబర్ 9, 2006 : దోహా ఆసియన్ గేమ్స్‌లో 800 మీటర్ల రన్నింగ్‌లో రెండో స్థానం

డిసెంబర్ 10, 2006 : లింగ పరీక్షలో ఫెయిల్ అయినట్లు ఒలింపిక్ అసోసియేషన్ ఆఫ్ ఆసియా (ఓసిఎ) ప్రకటన, రజిత పతకం వెనక్కి ఇవ్వడం.

డిసెంబర్ 18, 2006 : దోహాలో ప్రతిభ కనబర్చినందుకు శాంతికి తమిళనాడు ముఖ్యమంత్రి టెలివిజన్ సెట్, 15 లక్షల చెక్కు బహూకరణ.

సెప్టెంబర్ 5, 2007 : ట్యాబ్లెట్లు మింగి శాంతి ఆత్మహత్యా ప్రయత్నం చేసినట్లు వార్తలు

డిసెంబర్ 2007 : కోచ్‌గా శాంతి కొత్త అవతారం.

నిరూపించింది. గత ఏడాది సెప్టెంబర్‌లో తమిళనాడులోని పుదుకొట్టాయి ఆసుపత్రి నుండి బయటికి వచ్చినప్పుడు ఆమె గుండు చేయించుకొని బెరుకుబెరుకుగా కనిపించినా... మళ్లీ ట్రాక్‌పైకి చిన్నపిల్లలా గెంతింది.

కోచ్‌గా కొత్త అవతారం

ముక్కలు చెక్కలైన తన కలలను మళ్లీ ట్రాక్‌పైనే సాకారం చేసుకోవాలని నిర్ణయించుకుంది శాంతి. అయితే ఈసారి అథ్లెట్‌గా కాదు... కోచ్‌గా కొత్త అవతారమెత్తింది. తన కలలను తన శిష్యుల ద్వారా సాకారం చేసుకొనేందుకు ఉద్యుక్తురాలైంది. ఆమెను తమిళనాడు ప్రభుత్వం అథ్లెటిక్స్ కోచ్‌గా నియమించింది. దోహా ఆసియన్ గేమ్స్ (2006) జరిగి రెండేళ్లయింది. 2010లో చైనాలో జరగబోయే తదుపరి ఆసియన్ గేమ్స్‌కు మరో రెండేళ్ల సమయముంది. ఈ మధ్యకాలంలో 27 ఏళ్ల శాంతి జీవితం వృత్తాకారంలో తిరిగింది. గత రెండేళ్లుగా ఆమె ఒక్క ఈవెంట్‌లోనూ పాల్గొనలేదు. ఆ చీకటి రోజులను ఆమె బాధాతప్త హృదయంతో మర్చిపోయేందుకు ప్రయత్నిస్తోంది.

"కష్టకాలంలో నా కుటుంబ సభ్యుల నుండి, స్నేహితుల నుండి పూర్తి మద్దతు లభించింది. ఇప్పుడు సమస్యేమీ లేదు. అన్నీ సజావుగానే జరుగుతున్నాయి" అంటోంది శాంతి.

"నేను ప్రాక్టీసును ఆపేశాను. మళ్లీ ట్రాక్‌పైకి రావడం లేదు. కోచ్‌గానే సంతోషంగా ఉన్నాను" అని ఆమె సంతృప్తి చెందిన కళ్లతో పేర్కొంటోంది. కారణమడిగితే మాత్రం "వాళ్లు నన్ను పరుగెత్తకూడదని కోరారు. ఆ సంఘటన తర్వాత నేనే పరుగెత్తలేనని చెప్పాను" అంటోంది. 'వాళ్లు' ఎవరో శాంతికి మాత్రమే తెలుసు. అయితే వాళ్ల పేరు మాత్రం బయటపెట్టదల్చుకోలేదు. కానీ ట్రాక్‌పైకి మళ్లీ రావద్దని మాత్రం నిర్ణయించుకుంది. శాంతి ఆదాయమే ప్రస్తుతం వారి కటుంబానికి జీవనాధారం. 'లింగ వివాదం' కారణంతో రైల్వే శాఖ కూడా ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరించింది. ఇతర సంస్థలు కూడా అదే కారణంతో దూరంగా ఉంచాయి. చేయని తప్పుకు శిక్ష అనుభవించడమంటే ఇదేనేమో !

కుటుంబ సభ్యులు తన అభివృద్ధికి సూచనలివ్వడం కంటే తన ఆదాయంపైనే ఎక్కువగా దృష్టి పెట్టేవారని శాంతి తన సన్నిహితుల వద్ద ఆవేదన వెలిబుచ్చింది. ముఖ్యంగా దోహా గేమ్స్ తర్వాత తమిళనాడు ప్రభుత్వం బహూకరించిన 15 లక్షల రూపాయల చెక్కు తర్వాత వారి ఆలోచనలు డబ్బుల చుట్టూ మాత్రమే తిరుగుతున్నాయన్నది ఆమె ఆవేదన. శాంతి ప్రస్తుతం పుదుకొట్టాయిలో ఒంటరిగానే ఉంటోంది. ప్రతి రోజు ఉదయం 6.30 గంటలకే కోచింగ్ ప్రాక్టీసును ప్రారంభించాలి. దీంతో కథకురిచి నుండి రోజూ గంటసేపు ప్రయాణించడం ఆమెకు కష్టంగా మారింది. తనకు ఉద్యోగం ఇవ్వాల్సిందిగా తమిళనాడు ప్రభుత్వాన్ని శాంతి ఏడాది క్రితం అడిగింది. వెంటనే రెండేళ్ల కాంట్రాక్ట్‌కు ప్రభుత్వం అంగీకరించింది. దీంతో ఆమె మాచెవాడి ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో కోచ్‌గా తొలి అవతారమెత్తింది. ఇప్పుడు ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్‌లో ఆమె వద్ద శిక్షణ తీసుకుంటున్న వారిలో 42 మంది పిల్లలు (బాలురు, బాలికలు) ఉన్నారు.

శాంతి తన శిక్షణను రెండు దశల్లో - ఉదయం, సాయంత్రం సెషన్లలో ఇస్తుంది. ప్రతి సెషన్‌లో రెండు గంటల పాటు శిక్షణ ఇస్తుంది. ఇటీవల ఆమె సొంతగా 'ద ఒలింపియన్ స్పోర్ట్స్ అకాడమీ'ని కూడా ప్రారంభించింది.

శాంతి మళ్లీ ట్రాక్‌పైకి రావడం పట్ల తమిళనాడు క్రీడా శాఖ మంత్రి టిపిఎం మొహిదీన్ ఖాన్ మాత్రం ఆనందం వ్యక్తం చేశారు. "నాకు ఏ సమస్య వచ్చినా ఖాన్ వద్దకెళ్తాను. ఆయన ఓపికగా విని ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందించేవారు" అని శాంతి చెప్తుంది.

తన శిష్యురాలైన పద్నాలుగేళ్ల పి రాణిపైనే శాంతి ఆశలు పెట్టుకుంది. తనలాగే రాణి కూడా మిడిల్ డిస్టెన్స్ రన్నర్. ఇప్పటికే తన ఏజ్ గ్రూప్‌లో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిన రాణి రన్నింగ్ చూస్తుంటే తన గతం గుర్తుకొస్తోందని శాంతి నవ్వుతూ చెప్తుంది. పైగా ఆమె తనకంటే మెరుగైన అథ్లెట్ అని కూడా చెప్తుంది.

వీరిపైనే శాంతి ఆశలు

ఎం. చిత్ర (16 ఏళ్లు) : 400మీ/800మీ

పి. రాణి (16 ఏళ్లు) : 800మీ/1500/3000మీ

అజ్మీర్ ఖాన్ : 200మీ

రాజశేఖర్ : డిస్కస్ త్రో

సుభాష్ చంద్రబోస్ : షాట్‌పుట్



ఓ మంచి పుస్తకం

చైనా విప్లవ సేనాని చూటే 'జైత్రయాత్ర'

మహా విప్లవాలు, ప్రజా ఉద్యమాల పరిణామ క్రమాన్ని తెలుసుకోవడం ఎలా అవసరమో వాటికి నాయకత్వం వహించిన మహనీయుల జీవితాల్లోని ఆదర్శప్రాయమైన అంశాలను స్వీకరించడం కూడా అంతే అవసరం. అయితే నాయకుల్లో ఎక్కువమంది వ్యక్తిగత విషయాలను వెల్లడించడం ఇష్టంలేక, తీరికలేక తమ జీవితాలను గురించి ప్రజలకు చెప్పరు. ఆ కారణంగా వారి జీవితాల్లోగల అనుసరణీయమైన, ఆశ్చర్యకరమైన అనేక అంశాలు అలాగే మరుగున పడిపోతాయి. కనుకనే చైనా విప్లవ సైన్యాధ్యక్షుడు మార్షల్ చూటే జీవిత కథ తెలియచెప్పేందుకు ఎగ్నెస్ స్మెడ్లీ ఎంతో శ్రమపడవలసి వచ్చింది. అమెరికా పాత్రికేయురాలైన ఈమె చూటే వెంట తిరుగుతూ ఆయన జీవిత కథను చిత్రించింది. అదే సమయంలో పూసల్లో దారంలాగా చైనా విప్లవ క్రమ పరిణామాన్ని కూడా పేర్కొంది (ఒక దశ తర్వాత చూటే జీవిత విశేషాల కంటే విప్లవ పరిణామాల చరిత్రే ఎక్కువగా చోటు చేసుకుంది). అందువల్ల ఈ పుస్తకం ఉద్యమాభిమానులు, యువకమ్యూనిస్టులు తప్పక చదవవలసి వుంది. హైదరాబాద్ బుక్ ట్రస్టు వారు 'జైత్రయాత్ర' పేరిట ఈ పుస్తకానువాదం వెలువరించారు.

తెర

దారిద్ర్యం కారణంగా తమ పదముగ్గురు పిల్లల్లో అయిదుగురిని పుట్టగానే ఏటిపాలు చేసిన నిరుపేద తల్లిదండ్రులకు జన్మించాడు చూటే. ఇరవయ్యేళ్ల వయస్సు వచ్చేదాక దీపం ఎలా వుంటుందో ఎరగడు. ఆ కటిక పేదలు అరుదైన సందర్భాల్లో మాత్రమే నూనె దీపాలు వెలిగించుకునేవారట. ఎవరు ఎంత తిండి తినాలో ఇంటి పెద్ద అయిన నాయనమ్మ నిర్ణయిస్తే ఆ కొద్ది తిండి తిని అర్ధాకలితో లేచేవారు. ఉప్పు ఉత్పత్తికి పేరు మోసిన చూటే స్వరాష్ట్రం సెచువాన్‌లో పేదలకు అదీ దక్కేదిగాదు. వున్న మూడు రకాల ఉప్పుల్లోను అతి నాసిరకం ఉప్పుగడ్డలను కొనుక్కొని వేణ్ణీళ్లల్లో వేసి కరిగించి కూరలు దానిలో అద్దుకొని తినేవారు. అంతే తప్ప కూరల్లో ఉప్పు వేసుకోవడమనే సమస్యే లేదు. అంత కఠోర దరిద్రం!

చూటే తండ్రి వంటి వేలాది మంది రైతులు భూకామందుల చేతుల్లో భయంకరమైన దోపిడీకి గురయ్యేవారు. అదీగాక గోళ్లూడగొట్టి పన్నులు వసూలు చేసే కసాయి కలెక్టర్లు పైగా లంచాలు. లంచాలు ఇవ్వలేని వాళ్లను జైళ్లల్లో నెట్టేవారు. కరువులు వచ్చాయంటే ఇంట్లో వున్న సామాన్లన్నీ అమ్మేయడం చాలక ఇంట్లోని అందమైన ఆడపిల్లలను కూడా ముక్కు మొహం తెలియని వాళ్లకు అమ్మేవారు. వికారంగా వున్న వారిని వెట్టి చాకిరికై దాసీలుగా అమ్మారు. ఇదీ ఆనాటి పరిస్థితి.

తమపైన అధికారులు సాగిస్తున్న జులుం నుంచి తప్పుకోవాలంటే కుటుంబంలో ఒక్కడైనా చదువుకోవాలని చూటే తండ్రి, పెద తండ్రి నిశ్చయించుకొని ఆయన్ను చదువుకై పంపాడు.

చూటే విద్యతో పాటు భావ వికాసం కూడా పొందారు. పట్టభద్రుడైన అనంతరం పెద్దవాళ్ల ఆశలకు విరుద్ధంగా చూటే సైనిక పాఠశాలలో ప్రవేశించాడు. ఆనాటి నుంచి చైనా తిరుగుబాటుదార్ల గ్రూపులో చూటేకు సంబంధం ఏర్పడింది. ముంజేతి నరం కోసుకొని ఆ రక్తపు బొట్లతో రైతాంగ రహస్య సంస్థ సభ్యునిగా ప్రమాణం చేసిన చూటే ఆ తర్వాత కాలంలో కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడై మార్క్సిస్టు లెనినిస్టు విప్లవోద్యమ నేతగా రూపొందారు.

ఈలోగా చూటే తిరుగుబాటు సైన్యంలో అనేక హోదాలనుభవించాడు. ఎగుడు దిగుడులుగా సాగిన ఆనాటి (1919) కల్లోల అయోమయ పరిస్థితుల్లో మాజీ విప్లవకారులెందరో స్వార్ధపరులైన యుద్ధ ప్రభువులుగా మారిపోయారు. చూటే కూడా వారినే అనుసరించారు. చాలా మంది విప్లవకారుల్లో కనిపించని చూటే ప్రత్యేక లక్షణం ఇక్కడే కనిపిస్తోంది. ఆయన మధ్యలో కొంత కాలం ఘోరంగా పెడదోవపట్టి, మళ్లీ సరైన తోవలోకి వచ్చారు.

పెడతోవపట్టిన కాలంలో చూటే స్వార్ధం చూసుకొన్నాడు. అధికార విస్తరణకై మరో యుద్ధ ప్రభువుతో ఘర్షణ పెట్టుకొని ఆ యుద్ధంలో తన తమ్ముళ్లిద్దరినీ కోల్పోయాడు. దాంతో చూటేలో పశ్చాత్తాపం, పరాభవ వేదన తలెత్తాయి. నల్లమందుకు బానిసైపోయాడు. భోగలాలసుడైనాడు. అనుభవించడానికి అన్నీ వున్నా కొన్నాళ్లలోనే ఆలోచనలో పడ్డాడు చూటే. ఈ నిరర్థకమైన భోగలాలస జీవితాన్ని చూసి తనను తానే చీదరించుకున్నాడు. విదేశాలకు వెళ్లి చదువుకొని రావాలని, కొత్త జీవితాన్ని అలవరచుకోవాలని అనుకున్నాడు. ఓ క్యాంగటుంగ్ మూలికను కొనుక్కొని నల్లమందు అలవాటు నుంచి ఎంతో పోరాడి బయటపడ్డాడు.

విదేశాలలో వుండగానే చూటే కమ్యూనిస్టుగా తయారైనాడు. బెర్లిన్‌లో చౌ-ఎన్-లైని కలిసి పార్టీ సభ్యత్వం స్వీకరించాడు. మార్క్సిజం-లెనినిజాన్ని, చైనా విప్లవ సమస్యలను అధ్యయనం చేశాడు. ఆ తర్వాత తన నిరాశా నిస్పృహలను పూర్తిగా పారదోలి సరకొత్త చైతన్యంతో తన నలభయ్యవయేట చైనాకు బయలుదేరాడు.

కమ్యూనిస్టు పార్టీ సేనలకు నాయకుడుగా తయారైన అనంతరం చూటే ప్రదర్శించిన సమయస్ఫూర్తి, చాకచక్యం, సామర్థ్యం అమోఘమైనవి. మావో తదితరులతో కలిసి ఎప్పటికప్పుడు వ్యూహాలను రూపొందించడంలో, అమలు జరపడంలో చూటే అమోఘమైన పాత్ర నిర్వహించారు. ద్రోహి చాంగ్‌కై షేక్ దాడుల మధ్య అపూర్వమైన 'మహా ప్రస్థానం'లో ఎర్రసేన చేసిన త్యాగాలు, చూపిన శౌర్యం చరిత్రలోనే అపూర్వమైనవి. అలాంటి దశలో ఎర్రసేనను ముందుండి నడపడంలో చూటే సైనిక తంత్ర పరిజ్ఞానం ఎంతగానో తోడ్పడింది. చైనా విముక్తి అనంతరం కూడా చూటే సోషలిస్టు చైనాకు రూపురేఖలు దిద్దడంలో తన వంతు కర్తవ్యం నిర్వహించారు. చూటే జీవితంలోని వివిధ ఘట్టాలను ఈ పుస్తకం విపులంగా వర్ణిస్తుంది. అదేవిధంగా ఆయా దశల్లో ఆయన ఆలోచనాసరళిని మన ముందుంచుతుంది. అయితే చైనా చరిత్రలోని పరిణామాలను మరీ విపులంగా పేర్కొనడంతో అక్కడ కూడా జీవిత కథనం వెనుకపట్టు పట్టినట్లనిపిస్తుంది. అలాగే జీవిత కథ చివరిలో అర్థవంతంగా ముగుస్తుంది. అలా కాకుండా అనువాదకులైనా తర్వాతి కాలానికి సంబంధించిన ఒక అధ్యాయాన్ని చేర్చి వుండవలసింది. సహవాసి అనువాదం చక్కగా సాగింది. హైదరాబాద్ బుక్ ట్రస్ట్ వారు అనువాద రచనలే అయినా సామాజిక రాజకీయ ప్రయోజనం గల పుస్తకాలను ప్రచురించడానికి పూనుకోవడం హర్షణీయం.

✠



వంకాయ ఊరగాయ

కావలసినవి

వంకాయలు - 2 పెద్దవి
మెంతులు, ఆవాలు, వెల్లుల్లి - 1గరిటెడు
కారం - 1 గ్లాసు
ఉప్పు - 100 గ్రా॥
చింతపండు - 1/ 4 కేజీ
నూనె - 1 కేజీ
ఇంగువ - చిన్నముక్క

తయారుచేసే పద్ధతి

వంకాయలు కడిగి చిన్న ముక్కలుగా తరగాలి. చింతపండు నానబెట్టి చిక్కని గుజ్జు తీయాలి. మెంతులు, ఆవాలు నూనె లేకుండా వేయించి మెత్తగా పొడి చేసుకోవాలి. కొంచెం నూనె బాగా వేడి చేసి అందులో కారం, మెంతిపొడి, వంకాయ ముక్కలు అన్నీ వేసి, చింతపండు గుజ్జు కూడా పోసి, కలపాలి. వెల్లుల్లి నూనెలో వేయించి పోపు పెట్టి కలిపి తడిలేని జాడీలో పెట్టుకోవాలి.



చింతకాయ దోసకాయ పచ్చడి

కావలసినవి

దోసకాయలు -4, ధనియాలు - ఒక కప్పు, ఎండుమిర్చి - 100 గ్రాములు, వెల్లుల్లి - 3 రేకలు, చింతకాయ తొక్కు - తగినంత, ఇంగువ, కరివేపాకు - సరిపడినంత, తాలింపు గింజలు - తగినన్ని, ఉప్పు - తగినంత

తయారు చేసే విధానం

చేదులేని దోసకాయలను శుభ్రం చేసుకుని చెక్కుతీసి సన్న ముక్కలుగా తరిగి ఉంచుకోవాలి. ధనియాలు, ఎండుమిరపకాయలను వేయించుకుని పెట్టుకోవాలి. చింతకాయ తొక్కును పీచులేకుండా మెత్తగా గ్రైండ్ చేసుకుని దానిలో వేయించిన ఎండుమిరపకాయలు, ధనియాలు, వెల్లుల్లి రేకలు వేసి మరలా గ్రైండ్ చేసుకోవాలి. చివరిగా తరిగి ఉంచుకున్న దోసకాయ ముక్కలను వేసి నలిగీ నలగనట్లుగా గ్రైండ్ చేసుకుని తాలింపు వేసుకుంటే చాలా బాగుంటుంది.

కందిపప్పు పచ్చడి

కావలసినవి

కందిపప్పు- వంద గ్రాములు
వెల్లుల్లి - నాలుగు రేకలు
ఎండు మిర్చి - 4
జీలకర్ర - అర స్పూను
చింతపండు -కొద్దిగా
నూనె - 2 టీ స్పూన్లు
ఉప్పు, పసుపు - సరిపడినంత

తయారుచేసే విధానం

కందిపప్పు దోరగా వేయించుకోవాలి. కొంచెం నూనెలో ఎండుమిర్చి వేసి వేపాలి. మిక్సీలో ముందుగా ఉప్పు, వేయించిన మిర్చి, పసుపు, చింతపండు, వేసి మెత్తగా నలగనివ్వాలి. తరువాత ఇందులోనే కందిపప్పు వేసి మెత్తగా నలగనివ్వాలి. కందిపచ్చడి రెడీ. వేడి అన్నంలో నాలుగు నేతి చుక్కలు, కొద్దిగా కంది పచ్చడి వేసుకుని తింటే అదిరిపోద్ది.



చిన్న ఉసిరి పచ్చడి

కావలసినవి

చిన్న ఉసిరికాయలు - అర కేజీ
ఉప్పు - తగినంత
ఎండుమిర్చి - 50 గ్రాములు
వెల్లుల్లి - 4 రెబ్బలు
మెంతులు - అర స్పూను
నూనె - వేయించుకోడానికి సరిపడా
తాలింపు గింజలు - తగినన్ని

తయారు చేసే పద్ధతి

ఉసిరికాయల్ని శుభ్రంగా కడిగి గింజలు లేకుండా ముక్కలుగా కోసుకోవాలి. బాండీలో కొద్దిగా నూనె వేసి తాలింపు గింజలు వేసి వేగిన తరువాత ఎండుమిరపకాయలు వేయించుకోవాలి. మెంతులు వేయించుకోవాలి. మిగిలిన నూనెలో ఉసిరిముక్కలు వేసి మెత్తగా అయ్యే వరకు వేపాలి. మిక్సీలో మెంతులు, మిరపకాయలు, వెల్లుల్లి, ఉప్పు, పసుపు వేసి బాగా మెత్తగా చేసుకొని ఉసిరిముక్కల్ని కలిపి మెత్తగా చేసుకొని తాలింపు పెట్టుకోవాలి.



కథ

రచయిత ప్రేమ

> ఐదుసంవత్సరాలు కష్టపడితే ఆతరువాత యాభైఏళ్లు హాయిగా జీవించవచ్చు అని తెలియనందున అప్పుడు చదవ కుండా పిచ్చికథలు, నవలలు రాసుకుంటూ రోజులు గడిపాను. ఇప్పుడు పలు సమస్యలు ఎదుర్కొంటున్నాను. ఒకరూపాయి సంపాదించాలంటే నరకం చూడాలి.

- వై. కుసుమకుమారి

"శ్రీకాకుళం వదిలి ఇరవైఏళ్లు అయిపోయాయి. నేను మా అన్నయ్య అక్కడే చదువుకున్నాం. నాన్న అక్కడ సర్కార్‌లో బంట్రోతు కొలువుచేశాడు. చాలీచాలని జీతంతో అమ్మ ఇల్లు నెట్టుకొచ్చింది. ఇలా మీకు ఎన్నోసార్లు చెప్పాను. మాఅన్నయ్య ఫ్రెండు దివాకర్ అగ్రకులపోడు. ఆ రోజుల్లో మనలాంటి ఇళ్లకు రావడమనేది పైకులాలవారికి పెద్ద తప్పుగా ఉండేది. కనుక వేరెవ్వరూ రావడమనేదిలేదు. అసలు మాట్లాడ్డానికే ఇష్టపడేవారు కాదు. అయితే పట్టణం కనుక డిగ్రీకాలేజీలో నాకు పెద్దగా ఫ్రెండ్సులేక పోయినా కాలేజికి ఫస్టుమార్కులు నాకు రావడంతో అమ్మాయిలు తప్పదని నాతో మాట్లాడేవారు" సులోచన చెబుతుంటే ఆమె భర్త సన్నగా నవ్వుతూ వింటున్నాడు.

"రేపు మనం శ్రీకాకుళం వెళుతున్నాం. నేను కారులో నిన్ను విడిచి వెళతాను. నువ్వు నీకాలేజి నీవుండే ఇల్లు ప్రాంతం అన్నీ సరదాగా తిరిగి కళ్యాణమండపానికి వచ్చేయ్. ఎన్నిసార్లో ఆజిల్లా వెళ్లాలని అడిగావు. ఎక్కడ ఢిల్లీ ఎక్కడ శ్రీకాకుళం అని కాదన్నాను. ఎలాగూ నాస్నేహితుని చెల్లెలు పెళ్లికి వెళ్లక తప్పదు. నాతోబాటు నీవు వస్తున్నావు. ఇక నీపాత జ్ఞాపకాలు ముగించి నిద్రపో!" అని తాను నిద్రపోదామని అటు తిరిగాడు కృపారావు.

సులోచన పడుకుందేకానీ ఆమె ఆలోచనలు మాత్రం పాతజ్ఞాపకాలవైపే మళ్లాయి. తను రాసిన ఉత్తరం దివాకర్‌కు అందేఉండాలి. అతడు కలిసేందుకు వస్తాడా? రాడా? లోగడ రెండు ఉత్తరాలు రాస్తే డోర్‌క్లోజ్ అని రిటన్ వచ్చింది. ఎందుకో అతడు తనకు కావాలనే దూరమయ్యాడు. తాను అతడిని ఎంతగా ఆరాధించింది. తన వయస్సు అప్పుడు ఇరవై ఏళ్లు. తనింటికి అన్నతో వచ్చే దివాకర్ పొడుగ్గా సన్నగా తీక్షణమైన కళ్లతో కన్పించేవాడు. కులాలు మతాలు పట్టించుకునేవాడుకాదు. అంతకుమించి చిన్నకులాలవారిని హీనంగా చూసేవాడు కాదు. పొడుగ్గా బొద్దుగా ఉండే తనను అసలు పట్టించుకునేవాడు కాదు. 'వచ్చాను. మీ అన్నతో మాట్లాడాను. ఇక వెళ్లిపోతున్నాను' అన్నట్టు ఉండేవాడు.

ఒకరోజు దివాకర్ డిటెక్టివ్ నవల ఒకటి రాస్తే మద్రాసు పబ్లిషర్ ఒకరు ప్రింటు చేశారు. ఆకాపీ పట్టుకుని చాలామందికి చూపించుకుని ఆనందిస్తూ పనిలోపనిగా అన్నయ్యకు చూపించాడు. అక్కడే ఉన్న తనకు చూపాడు. ఎంతో ఆశ్చర్యమనిపించింది. 96పేజీలు రాయడం అంటే మాటలా అనుకుని చదివితే తగవులు, ఖూనీలు, దర్యాప్తులతో ఉందా బుక్. ఏదో ఉత్కంఠగా చివరపేజీవరకు ఏకబిగిగా చదివినా డ్యూటీ ముగించుకుని వచ్చిన నాన్న ఆబుక్‌ను చూసి "ఇలాంటివి చదివితే చెడిపోతారు. ఎవరిచ్చారు నీకు?" అని కోప్పడ్డాడు. ఆబుక్ రాసింది మన దివాకర్ అని చెబితే నాన్న ఆరాత్రంతా చదివి "ఆబాబు గొప్ప తెలివైనవాడు" అని తను ముందు ఏర్పరచుకున్న అభిప్రాయాన్ని దివాకర్‌కోసం మార్చుకోవడం చాలా ఆశ్చర్యమనిపించింది.

ఆబుక్‌తోనే దివాకర్ బంగారు భవిష్యత్‌కు ఒకరకంగా బీటలు ఏర్పడ్డాయి. అతడు చదివే డిగ్రీఫైనల్‌ఇయర్ పరీక్షలకు కూడా వెళ్లకుండా డిటెక్టివ్ పుస్తకాలు రాయడంలో మునిగిపోయాడు. అతడిలో రచయిత చాలా స్పీడు. ఎన్నో రాశాడు అని తలచుకుని గాఢంగా నిట్టూర్చింది. నిద్రపోవాలనిపించలేదు. ఇంకా గతాన్ని గుర్తుతెచ్చుకుని ఆనందించాలనిపించిందామెకు.

దివాకర్ రాసిన బుక్కు ఆప్యాయంగా చదువుతున్నందున తనకు ఆరేడు పుస్తకాలు ఇచ్చాడు. అందులో ప్రేమమీద రీసెర్చి చేసినవాడిలా కొన్నిపేజీల్లో రాస్తుంటే ఎందుకో దివాకర్ ఆలోచనలు మనస్సు నిండా అలుముకున్నాయి. ఒకరోజు ఇంట్లో ఎవరూ లేనప్పుడు ఒక ఉత్తరం రాయాలని నిర్ణయానికి వచ్చేసింది. అమ్మ ఎండుపుల్లలకోసం ఏటి దిబ్బల పక్కనే ఉన్న తోటలవైపుకు వెళ్లేది. అలా వెళ్లడంతో ఒకరటావు లేఖ రాసింది. రాసినపుడు గుండెలు బరువెక్కినవైనం ఇప్పటికి గుర్తుగా మిగిలిపోయింది.

ఆ ఉత్తరం దివాకర్‌కు ఎలా ఇవ్వాలో అర్ధంకాలేదు. అతడు పుచ్చుకున్నాక గోలచేస్తే అమ్మా, నాన్న, అన్న ఏమనుకుంటారు అని గుబులు మనస్సులోనే ఉంది. ఉత్తరం ఇవ్వాలా? వద్దా? అని రెండు రోజులు సరిగ్గా తిండితినలేక నిద్రపోలేని పరిస్థితిని సులోచన గుర్తుకు తెచ్చుకుని బెడ్‌మీద అటుఇటు దొర్లి నవ్వుకుంది. అప్పటికే భర్త నిద్రలో ఒదిగిపోయాడు.

సులోచన ఆరోజు దివాకర్ వచ్చేటైముకు ఇంట్లో ఎవ్వరూ లేనందున ఉత్తరం ధైర్యంగా ఇచ్చేసింది. దాన్ని వేరే ఎక్కడైనా చదివి అభిప్రాయం చెప్పమని తను కోరినపుడు గొంతు పూర్తిగా పూడుకుపోయింది. దివాకర్ ఆలేఖ పుచ్చుకుని తీక్షణంగా చూసి తనజేబులో పెట్టుకుని ఒక కొత్త నవల ఇద్దామని వచ్చినవాడు ఇవ్వకుండానే వెళ్లిపోయాడు.

అక్కడికి రెండురోజుల తర్వాత రాత్రి ఈదురుగాలిలో కిరసనాయులు బుడ్డీ రెపరపలాడుతున్నప్పుడు భోజనాలు చేస్తుంటే అన్న దివాకర్‌కోసం అమ్మానాన్నలకు చెప్పాడు. అమ్మా దివాకర్‌కు నాచదువు గురించే తెలుసు. సులోచన చదువు గురించి ఏమీ తెలియదు. ఇది టెన్త్, ఇంటర్ కాలేజి ఫస్టు, శతశాతం మార్కుల నిధి అని తెలుసుకున్నాక ఆశ్చర్యపడ్డాడు. ఆమాటలకు చెవులు రిక్కించిన సులోచన తన గురించి వాకబు చేస్తున్నాడంటే తప్పకుండా తన లేఖకు స్పందించి ఐలవ్‌యూ చెప్పడానికి సిద్ధపడుతున్నాడు అని ఎంతో ఆనందించింది.

వారం తర్వాతగాని కనబడలేదు దివాకర్. తన ఉత్తరం వలన అతడు రాకుండా పోయాడనుకుంది. అయినా తనలాంటిదానికి పెద్దకులపోళ్లతో ప్రేమలేంటి నాపిచ్చిగాని అని పదేపదే తనను తాను నిందించుకుంది. "దివాకర్ అందరిలాంటివాడే అతడికి కులపిచ్చి ఉంది. ఏదో తప్పదని అన్నయ్య దగ్గర లెక్కలు నేర్చుకోవడానికి వచ్చేవాడు. తానో పెద్దరచయితనని అహంతోనే తనకు చదవడానికి అతడు రాసే నవలలు ఇచ్చాడు" అని అనుకుంది. దివాకర్ ఆలోచనలకు దూరం పెట్టేయడమేకాదు ఒకరకమైన మండిపాటు తనలోనే ప్రదర్శించుకుని అతికష్టంగా చదువులవైపు మళ్లించుకోవడానికి నానాయాతనలు పడింది.

ఒకరోజు రానేవచ్చాడు దివాకర్. అప్పుడు ఇంట్లో ఎవరూ లేరు. అతడిని చూడగానే ఒకరకంగా భయం మరోరకంగా తెలియని ఉద్వేగం అయినా తమాయించుకుని 'అన్న లేదు' అని పొడిగా అనేసింది.

"నేను వచ్చింది నీకోసం. నీతో మాట్లాడ్డానికి ఈటైమ్‌లో ఎవరూ ఉండరని వచ్చాను. మీఅమ్మ ఎండుపుల్లల కోసం వెడుతుంది కదా! మీఅన్న కాలేజీలో ఉన్నాడు.

నాకు చదువు సరిపడడంలేదు.లాస్టు టూ అవర్సు ఎగ్గొట్టి నీకోసం వచ్చాను"

ఆమాటలకు అయోమయంగా చూసింది. మళ్లీ మనస్సులో కొత్త ఆశలు చిగుర్చాయి. దివాకర్‌ను తాను తప్పుగా తీసుకున్నానా అని కళ్లు పెద్దవి చేసింది. "చూడు సులోచనా, నీఉత్తరం చదివాను. కులమతాలకు అతీతుడవు అని నన్ను మెచ్చుకున్నావు.నాపై ఆశలు పెంచుకున్నానన్నావు. నీదాన్ని చేసుకో అని అర్థించావు. ఇవన్నీ నాకు నచ్చాయి. నీవంటే నాకు ఇష్టమేర్పడింది.నాకున్న రచనా పరిజ్ఞానంతో లవ్‌లెటర్‌రాశాను. అందులో ఏమిరాశానో తెలుసా? నాకంటికి నీవు కన్పించే అందమైన బొమ్మవు అని అణువణువు కొత్తగా కవిత్వాన్ని రంగరించి రాశాను"చెప్పడం ఆపేసి మంచినీళ్లు అడిగాడు.

తెచ్చి ఇచ్చింది. నీళ్లు తాగాక గ్లాసు చొరవగా అందుకుని మిగిలిన నీళ్లు తాగబోయింది. బలవంతంగా లాక్కుని నేలమీదకు పారబోశాడు. సులోచనకు అర్థంకాలేదు. "అలా కూర్చో సులోచనా! నేను రాసిన లవ్ లెటర్ నీకు ఇవ్వాలని ఎంతో ఉవ్విళ్లూరాను. నిన్ను చేసుకుంటే నాకు నాకులంతో లేనిపోని ఇబ్బందులు తప్పవు. అందుకే నిన్ను తీసుకుని దూరంగా మద్రాసు పోదామనుకున్నాను.అక్కడ నేను నారచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తే నువ్వు డిగ్రీ పూర్తిచేసుకుని ఏదోఒక ఉద్యోగం చేసుకుంటే సరిపోయేదన్నంత భారీగా ఆలోచించాను. అయితే ఈమధ్య నేను నీగురించి నీఅన్నను అడిగాను. వాడు నీమార్కుల గురించి చెప్పాడు. అలాగే మీమాదమ్‌గారు విశాలాక్షిని అడిగాను. నీగురించి గొప్పగా చెప్పింది. "ఎలాంటి లెక్క అయినా బ్లాక్‌బోర్డుమీద మేము రాసేలోపు పూర్తిచేసి మా ముందుంచుతుంది. ఆమె మట్టిలో మాణిక్యం అని చెప్పింది"

ఆమాటలు దివాకర్ నోటిలోంచి వెలువడుతుంటే సులోచనకు పట్టరాని సంతోషం వేసింది.ముఖం ఎరుపెక్కింది.

"అప్పుడు నేనేమి చేశానో తెలుసా? నీకు రాసిన లవ్‌లెటర్ చించేశాను. నీగురించి నేను చేసిన ఆలోచనలను, పిరికిపందగా పారిపోదామనుకున్న నా కులభయాన్ని ఛిద్రం చేసి నానుంచి తరిమేశాను. ఇప్పుడు విషయానికి వస్తాను. కులమతాలు తేడా మనం అవునన్నా కాదన్నా మనఇష్టం. కానీ, నీవు చదువులతల్లిగా శతశాతంలో ఉంటే నేను చదువులో దరిద్రం అనుభవిస్తు పాస్‌మార్కులకోసం ఇప్పుడు నీఅన్నతో చెప్పించుకోవడానికి ఇక్కడికి వస్తున్నాను. చదువు విషయంలో నీముందు నిలబడదానికి అర్హత లేనివాడినే కదా. నీవు మరిన్ని చదువులు చదవాలి. నీవు నాలాంటి హీనుడితో కాదు జీవితం పంచుకోవల్సింది" ఉద్వేగంగానే చెప్పాడు.

సులోచన ఏదో చెప్పబోయింది. ఆమెకు అవకాశం ఇవ్వనేలేదు."నీ వంటి చదువులతల్లిని నేను గౌరవించాలి.నారచనలు చూసి కొంతమంది ఇప్పటికే సరస్వతీపుత్రుడు అని అంటున్నారు. నేను రాతగాడినే కావచ్చు. చదువులో మాత్రం నలభైశాతంవాడిని. నాకు తెలుసు నేనేమేరకు సరస్వతిపుత్రుడనో అందుకే చదువులతల్లివైన నిన్ను గౌరవిస్తు నీకు దూరంగా జరిగిపోతున్నాను.నేను ఆశించేది నీవు మరిన్ని ఉన్నతశిఖరాలు అందుకోవాలని.అందుకోగలవు. నాశిరస్సు వంచి నీకు నమస్కరి స్తున్నాను. నీకు నేను ఏవిధంగా సరితూగను. నీతోవలో నడిచేందుకు పనికిరాని వాడిని. నన్ను మన్నించు" చెప్పి వెనుదిరిగిపోయాడు.

సులోచన అవాక్కయిపోయింది. ఆతరువాత తండ్రి బదిలీమీద ఊరు వదిలేశారు. ఆపైన ఎన్నిసార్లు ఉత్తరాలు రాసినా దివాకర్ జవాబు ఇవ్వలేదు. డోర్‌లాక్ అని ఒకసారి ఉత్తరం తిరిగొచ్చిన నాటినుంచి ఉత్తరాలు రాయడం మానుకుంది. అప్పట్నించి నేటివరకు అంటే ఇరవై ఏళ్లుగా దివాకర్ విషయంలో తేరుకోలేకపోయింది.గతం అంతా కదులుతుంటే మరి ఆపైన ఆలోచించకుండానే నిద్రలోకి జారుకుంది.

☆☆☆

శ్రీకాకుళంలో అడుగుపెట్టింది సులోచన. ఆమె మనస్సు రెపరెపలాడిపోయింది. కారులో తానొక్కతే బయల్దేరింది. సీతారామ టాకీసు వెనుకనే ఉన్న ఇసుక దిబ్బలవైపుకు పోనివ్వమంది. అక్కడ ఇళ్లతో నిండిపోయిందా ప్రాంతం. తానుండే పెంకుటిల్లుకోసం వెతికింది. పాతజ్ఞాపకాలను మింగేస్తూ అక్కడ కొత్తకట్టడాలు ఆక్రమించేసుకున్నాయి. అక్కణ్నించి ఉస్సురంటూ బయల్దేరింది. తాను చదివిన ఉమెన్సు కాలేజికి వెళ్లింది. అక్కడ పాతజ్ఞాపకాలు దొంతరలు గుర్తుకురాగా ఆనందంతో కొంతసేపు గడిపాక వెనుదిరిగి కళ్యాణమండపానికి వచ్చేసింది.

ఆమె కళ్లు దివాకర్‌కోసం వెతుకులాడాయి. దివాకర్ పేరుతో పలుపత్రికలలో కథలు, వ్యాసాలు వస్తూనే ఉన్నాయి. అతడికోసం రెండు మూడుపత్రికల ఆఫీసులకు అడ్రసు అడిగితే చెప్పలేదు సరికదా ఆ సబ్ ఎడిటర్‌లేదు ఈఎడిటర్ లేదు అని చెప్పి తప్పించుకున్నారు.దాంతో ఆపద్ధతిలో వెతకడం దండుగ అని తానే ఒకసారి మారుపేరుతో కొన్నికథలకోసం పొగడ్తలతో ముంచెత్తి దివాకర్ పాతఅడ్రసుకు ఒక కార్డువేస్తే వెంటనే రిప్లయ్ వచ్చింది.అంటే అతడు ఆనాడు కావాలనే తన ఉత్తరాలను డోర్‌లాక్, రీడిరెక్టు అని రాసి పోస్టుడబ్బాలో పడేశాడన్నమాట అనుకుంది. ఇప్పుడు తాను వస్తున్నట్టు రాసింది వస్తాడో లేదో చూడాలనుకుంది.

రానే వచ్చాడు. ఇరవైఏళ్ల తరువాత కలిశారు. దివాకర్ సామాన్యుడిలా ఉన్నాడు. తనకోసమే వెతుకుతున్నాడు. అప్పటిసైజుకు మూడింతలున్న తనను గుర్తుపట్టలేదు తానే దగ్గరగావెళ్లి "హాయ్ దివా బావున్నావా?"

తలతిప్పి చూశాడు.ఇద్దరు చాలాసేపు పాతవిషయాలు మాట్లాడుకున్నారు. ఇంతలో సులోచన భర్త వస్తే పరిచయం చేసింది.

"మిస్టర్ దివాకర్! ఈమె ఎప్పుడు మీగురించి మీ కథల గురించి, చెబుతుంది.సరే మీరు మాట్లాడండి నాఫ్రెండ్సు ఎదురు చూస్తున్నారు" అని చెప్పి వెళ్లిపోయాడు.

"ఏంచేస్తున్నావు?అప్పటికి ఇప్పటికి నీలో తేడా కన్పిస్తోంది. ముఖంలో ఏదో అలసట కన్పిస్తోంది"

"నేను కండిషన్డ్ బెయిల్‌మీద ఉన్నాను. రోజూ పోలీసుఠాణాలో రెండుపూటలా సంతకాలు పెట్టాలి.నాకు రేషన్‌డిపో ఉండేది.దానిమీద కొత్తగా వచ్చిన ప్రాంతీయపార్టీ పోలీసులతోరైడ్ చేయించి కోర్టుకుకేసు కట్టింది. నీకు ఆరోజు చెప్పాను. చదువులో నలభైశాతం వాడిని ఎందుకో చదవాలనిపించేది కాదు. ఆనాడు ఐదుసంవత్సరాలు కష్టపడితే ఆతరువాత యాభైఏళ్లు హాయిగా జీవించవచ్చు అని తెలియనందున అప్పుడు చదవకుండా పిచ్చికథలు, నవలలు రాసుకుంటూ రోజులు గడిపాను. ఇప్పుడు పలు సమస్యలు ఎదుర్కొంటున్నాను. ఒకరూపాయి సంపాదించాలంటే నరకం చూడాలి" వేదాంతిలా చెప్పాడు.

"మరి చాలా కథలు పత్రికలలో అచ్చవుతున్నాయి. వాటికి రెమ్యునరేషన్ ఉంటుందికదా. అలాగే ఎన్నో నవలలు రాస్తునే ఉన్నావు."

"నీకు అప్పట్లో రెమ్యూనరేషన్ రెండువేలని చెప్పేవాడిని. కానీ, నాకు అప్పటిలో నవలకు ఇచ్చేది కేవలం యాభైరూపాయిలు. తెలుగు సాహిత్యంలో సంపాదన చాలా తక్కువే. అప్పటిలో గ్రామదేవత పండుగకు నీవు ఇంట్లో చీరకొనమంటే జీతాలు అందక మీనాన్న కొనలేకపోతే నాకు అందిన మూడు నవలల పారితోషికం 150రూపాయలతో నీకు చీరకొని తెచ్చాను. సరే, నాకు వేరేపని ఉంది. మరోసారి ఎప్పుడైనా కలుద్దాం" అని బయల్దేరపోయాడు.

"నన్ను ఆరోజు కాదనుకుంటే ఈరోజు ఒకస్టేట్ ఆఫీసర్ సంపాదన అంతా నీకే చెందేది నువ్వు తప్పుచేశావు. ఏదేదో చెప్పి నన్ను నాప్రేమను తిరస్కరించావు" వెడుతున్న దివాకర్ చేయిపట్టుకుని మరీ చెప్పింది.

సున్నితంగా చేయి వెనక్కి తీసుకుని "నేను ఆరోజు తీసుకున్న నిర్ణయానికి ఇప్పుడు ఎంతో ఆనందిస్తున్నాను. నీభర్త నీవలే ఒకఫీసర్. మీజంట చూశాక నాకు ఎంతో సంతోషంగా ఉంది. నేను కిందామీదా పడి చదివినా ఒక గుమాస్తా అయ్యేవాడిని. నీవో చదువులతల్లివి. అందుకే నేను అందుకోలేని శిఖరంపై కూర్చున్నావు. నీవు ఏజాతిలో పుడితేనేం పూజ్యనీయురాలవు" ఆమాటలకు సులోచనకు కళ్లలో నీళ్లు తిరిగాయి.

"దివాకర్ నీకెప్పుడైనా ఆర్థికసాయం కావాలంటే నన్ను అడుగు. ముఖమాటపడకు" బ్యాగులోంచి ఒక విజిటింగ్ కార్డు తీసి తన పర్సనల్ ఫోన్‌నంబర్ గ్రీన్‌ఇంకుతో రాసిచ్చింది. ఆవెంటనే వెనుదిరిగాడు. కనుమరుగయ్యేవరకు చూసింది. అప్పుడే ఆమె కూతురు వచ్చి "అమ్మా నీ విజిటింగ్ కార్డు నేలమీద పడుంది" అని అందించింది. ఆకార్డు చూసి గతుక్కుమంది. తను రాసిన పర్సనల్ నెంబర్ చూశాక దివాకర్ కావాలనే కిందపడేసి వెళ్లిపోయాడు.అప్పటికే ఆమె కళ్లలో ఊరిన నీళ్లు చెంపలమీదకు జారాయి.

జోక్స్... జోక్స్...

రెండంగుళాలు

రష్యా, అమెరికా, ఇండియా దేశాల చిన్నపిల్లలు మాట్లాడుకుంటున్నారు.

రష్యా పిల్లాడు: మా దేశంలో విమానాలు ఆకాశాన్ని గీసుకుంటూ వెళ్తాయి. గీసుకుంటూ అంటే గీసుకుంటూ కాదులే, రెండంగుళాల కింద నుండి వెళ్తాయి.

అమెరికా పిల్లాడు: మా దేశంలో విమానాలు భూమిని రాసుకుంటూ వెళ్తాయి. రాసుకుంటూ అంటే రాసుకుంటూ కాదులే. రెండంగుళాల పైనుండి వెళ్తాయి.

ఇండియా పిల్లాడు: మా దేశంలో అందరూ ముక్కుతో అన్నం తింటారు. ముక్కుతో అంటే ముక్కుతో కాదులే, రెండంగుళాల కింద నుండి తింటారు.

టి. గౌరీ నాయుడు, రాపాక.

నచ్చని పని

మీరు వైద్యం చేయించుకున్నారు కానీ, ఫీజు ఇవ్వలేదు అన్నాడు రోగితో డాక్టర్.

మనసుకు నచ్చని పనులు చేస్తే రోగం తిరగబెడుతుందని మీరే అన్నారు కదా డాక్టర్ అందుకని... అన్నాడు రోగి.

పండు, వర్ని, నిజామాబాద్.

ఆ ఒక్కటి ఏది?

పిల్లలూ... కింద కుక్క, కోడి, పిల్లి బొమ్మలున్నాయి కదూ. ప్రతి లైన్లో మూడు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. కానీ వాటిలో ఒకటి మాత్రం తేడాగా ఉంది. అదేమిటో గుర్తుపట్టి సున్నా చుట్టండే.



జవాబు : 2, బి, ఆ

జత చేసేద్దాం

ఫ్రెండ్స్... ఇక్కడ ఐదు ఆకారాలు ఉన్నాయి. వీటి జతగా కింద మరో ఐదు ఉన్నాయి. అయితే దేనికి ఏది సరిపోతుందో చూసి జత చేయండి.



జవాబు: A-2, B-5, C-1, D-3, E-4



లెక్క చేద్దామా...

పిడుగులూ మీరు తీసివేతలు బాగా చేస్తారు కదూ. అయితే మీకు ఇక్కడ జవాబు కనిపిస్తోంది. పైన ఉండే అంకెలు ఏవో మీరే కనుక్కోవాలి.

జవాబు: 42796- 9463=33333

నిజంగా తాగొచ్చా!

పిల్లలూ... చూశారా అంత ఎత్తైన కొండపై నుండి పడే జలపాతాన్ని ఒక వ్యక్తి ఎలా తాగేస్తున్నాడో. ఇది ఎలా సాధ్యమా అని అనుకుంటున్నారా. నిజానికి ఇది ఎవరికైనా సాధ్యమేనర్రా. ఎలాగంటే ఇది ఫోటో ట్రిక్‌మాత్రమే.





రంగులద్దండి

నేస్తాలూ... పైన ఉన్న బాక్సులో ఒక చుక్క ఉన్న చోట పసుపు పచ్చ రంగు, రెండు చుక్కలు ఉన్న చోట ఎరుపు రంగు వేయండి. మీకు ఏం కనిపిస్తుందో చెప్పండి .

ఎలా?

పిల్లలూ... ఇక్కడ పుల్లలతో నాలుగు బాక్సులు చేశారు. అయితే మీరు ఒక పుల్లను మాత్రమే తీసి కానీ, జరిపికానీ మూడు బాక్సులు చేయాలి. మరి చేస్తారా.



వస్తువులేవో....

పిడుగులూ... పైన ఒక జంతువుంది చూశారుగా! నిజానికది జంతువుకాదనీ, కొన్ని వస్తువులతో ఆ ఆకారం చేశారని మీకూ తెలుసు కదూ. అయితే ఆ జంతువులోని వస్తువులు కూడా దాని చుట్టూనే ఉన్నాయి. వాటిని కనిపెట్టి సున్నా చుట్టండి.

అట్టమీది కథ

అవనిపై అద్భుతం అమెజాన్ అరణ్యం

అరణ్యాలు జీవజాల అభివృద్ధికి పుట్టినిళ్లు. అది సూక్ష్మజీవి కావచ్చు, మానవుడే కావచ్చు - దాదాపు ప్రతి జీవీ అరణ్యాల ద్వారా లబ్ది పొందినదే. అటువంటి మహారణ్యాలు మానవుల 'అభివృద్ధి'కి సమిధలైపోతున్నాయి. కొన్ని అంతరించిపోతే, ఇంకొన్ని ఆ దశలో వున్నాయి. ఇంకా చాలా వరకు అంతరించిపోయే ప్రమాదపుటంచులో ఉన్నాయి. ఈ భూగోళం మీద అత్యంత విశాలమైన అరణ్యం సైతం మానవుల దాడికి దడుచుకుంటోంది. ఆ విశాలారణ్యమే అద్భుత అమెజాన్. అసలక్కడ విశేషాలేంటి? అక్కడ జీవ వైవిధ్యం ఎంత విస్తృతంగా వుంది? మానవుని మతిమాలిన చర్యల వల్ల ఎలాంటి ముప్పు వాటిల్లుతోంది? వంటి వివరాలు ఈ వారం మీకోసం...

-డా॥ కాకర్లమూడి విజయ్



దక్షిణ అమెరికా, ఆ ఖండంపైనున్న ఉత్తర అమెరికా ఆధునికతకు ఆనవాలమైతే, ఆఖండం మాత్రం ప్రకృతికి ఆలవాలం. ఆ ఖండంలో ఉత్తరాన తొమ్మిది దేశాల సామూహిక ఆస్థిగా పరుచుకున్నదే అమెజాన్ రెయిన్ ఫారెస్ట్. బొలీవియా, పెరు, కొలంబియా, వెనిజులా, సురీనామ్, ఫ్రెంచ్ గయానా, గయానా దేశాలలో ఈ అరణ్యం విస్తరించినా, బ్రెజిల్ దేశంలోనే అది 60 శాతానికి పైగా ఉంది. అమెజాన్ ప్రపంచంలోనే అతిపెద్ద అరణ్యం. అత్యధిక జీవజాతులు (మొక్కలు, జంతువులు) గల ఏకైక ప్రదేశం.

పే...ద్ద అడవి

అమెజాన్‌ని రెయిన్ ఫారెస్ట్ (వర్షారణ్యం) అంటారు. అంటే అక్కడ నిత్యం వర్షిస్తుందని కాదుకానీ, విపరీతమైన తేమ ఉంటుంది. పైగా, అది భూమధ్య రేఖకు దగ్గరగా ఉండటంతో విపరీతమైన వేడి కూడా ఉంటుంది. దాంతో అరణ్యం మొత్తం తేమ పేరుకుపోతుంది. ఈ ఉష్ణప్రాంత అరణ్యాలలో ఆకారణంగా అనూహ్యమైన విస్తృతి, వైవిధ్యంతో జీవాభివృద్ధి జరిగింది. అమెజాన్‌లో ఈ రకమైన అభివృద్ధి కొన్ని మిలియన్ సంవత్సరాల పరిణామ ప్రక్రియ. ఈ ప్రాంతం దాదాపు 500-200 మిలియన్ సంవత్సరాల క్రితం ఏర్పడిందని అంచనా. దాదాపు 1.7 బిలియన్ ఎకరాలలో విస్తరించిన అమెజాన్ బేసిన్‌లో 5.5 మిలియన్ చదరపు కిలోమీటర్ల మేర అరణ్యం వ్యాపించింది. మొత్తం భూగోళంపై ఉన్న అరణ్యాలన్నింట్లోకి ఇది పెద్దదే కాక, మొత్తం అరణ్యాల విస్తీర్ణంలో సగానికి పైగా ఇదే ఆక్రమించుకుంది.

ప్రకృతి మాతా వందనం... అభివందనం

అమెజాన్ ప్రకృతి సృష్టించిన ప్రత్యేక ప్రదేశం. ఇక్కడ కనిపించే జీవ చక్రాలు, మార్పులు బహుశా ఇక్కడికే పరిమితం. మానవుడు చంద్రుణ్ణి చుట్టిరాగలిగాడు కానీ, అమెజాన్ అరణ్యం మొత్తం అర్థం చేసుకోలేకపోయాడు. పరిశోధించవలసిందీ, పరిశీలించవలసిందీ అమెజాన్‌లో ఇంకా చాలా వుందని స్పష్టమైపోయింది. అందుకనే అది మరింత అద్భుతంగా, రహస్యంగా మిగిలిపోయింది. ఇంతవరకు తెలియని ఏ కొత్త జాతి మొక్క దొరకవచ్చో, ఏ కొత్త జంతువు కనిపించవచ్చో అని పరిశోధకులు ఆసక్తితో

అంతరిస్తున్న వర్షారణ్యాలు

వర్షారణ్యాలు ఒకప్పుడు భూభాగంలో 14 శాతం విస్తరించి ఉండేవి. ప్రస్తుతం అవి 6 శాతానికి తగ్గిపోయాయి. మరో 40-50 ఏళ్లలో అవి కూడా అంతరించిపోయే ప్రమాదముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. * ప్రతి సెకనుకు దాదాపు ఒకటిన్నర ఎకరా అడవి మానవుల కారణంగా నిర్వీర్యమైపోతుందని అంచనా. * అరణ్యం అంటే దానిలోని కలప చెట్ల ఆధారంగా విలువ కట్టే హ్రస్వ దృష్టి గల ప్రభుత్వాలు, స్వార్థ వ్యాపారుల వల్లే అధిక నష్టం జరుగుతోంది. * వర్షారణ్యాల ధ్వంసం కారణంగా ఏటా 50,000 జీవ జాతులు అదృశ్యమైపోతున్నాయి. * ఒకప్పుడు పది మిలియన్లకు మించిన అమెజాన్ ప్రాంతపు 'ఇండియన్ల' సంఖ్య ఇప్పుడు రెండు లక్షల కంటే తక్కువే! * భూమ్మీద ఇరవై శాతం కంటే ఎక్కువ ఆక్సిజన్ అమెజాన్ నుండే ఉత్పత్తి అవుతుంది. * అమెజాన్‌లో సుమారు 3000 రకాల పండ్లు పండుతాయి. మిగతా ప్రపంచం దాదాపు రెండు వందల రకాలు తింటే, అమెజాన్ ఇండియన్లు 2000 రకాలు తింటారు.

రబ్బరు చెట్టు

అమెజాన్‌లో తిరుగుతుంటారు.

మూలికలతోటే వైద్యం

ఇక్కడ నివసించే తెగలు కూడా విశిష్టమైనవే. వారి కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు అటుంచితే, అద్భుతమైన అమెజాన్ అరణ్యంలో వారూ మమేకమై ఉండటం, అరణ్య ఫలాలను వాడుకోవడం వంటివీ అద్భుతాలే. ఈ ప్రాంతంలో అనేక అటవీ మూలికలతో ఇంకా వైద్యం జరుగుతూనే ఉంది. అటువంటి వైద్యం, కిటుకులు తెలిసిన 'మందులోళ్లు' తమ రహస్యాలను ఇతరులకు చెప్పకుండానే చనిపోతున్నారు. అప్పటికీ వందకు పైగా ఆధునిక ఔషధ మూలాలు అమెజాన్ అరణ్య మూలికల నుండే వచ్చాయి.

సరికొత్త అన్వేషణలు

అనేక శాస్త్రీయ శాఖలకు అమెజాన్ గని వంటిది. పరిశోధకులు అడవిలో ప్రవేశించిన ప్రతిసారీ దాదాపు ఒక కొత్త జీవిని కనుగొనడం పరిపాటి. అలాగే ఆంత్రోపాలజీ పరిశోధకులకు మానవ సంస్కృతికి సంబంధించిన సమాచారం ఎప్పుడూ కొత్తగా లభిస్తూనే ఉంటుంది. అడుగడుగునా చెట్లతో ఉన్న అమెజాన్‌లో శిలాజాలను అన్వేషించడం కష్టమైన పనే. కానీ తరచూ శిలాజాలు దొరుకుతూ కొత్త వివరాలను అందిస్తూనే ఉన్నాయి.

ప్రస్తుతం అమెజాన్‌లో లభ్యమయ్యే అన్ని గింజలు, పండ్ల మొక్కల ఉపయోగాలతో పాటు వాటి జన్యువివరాలను క్రోడీకరించడంమీద కూడా శ్రద్ధ పెడుతున్నారు.



భూగోళపు ఊపిరితిత్తులు

అమెజాన్ అరణ్యం భూగోళానికీ, దాని వాతావరణానికి ఎంతో మేలు చేస్తుందని దానిని 'భూగోళపు ఊపిరితిత్తులు' అని పిలుస్తారు. ఆకాశం నుండి చూస్తే పచ్చని తెర కప్పినట్టు, అరణ్యం లోపలినుండి చూస్తే అసలు సూర్య కిరణాలే నేలకి తాకవేమో అన్నంత దట్టమైన ఆకుల కప్పు ఉన్నట్టూ కనిపించే ఈ అరణ్యం ప్రపంచ వాతావరణాన్ని ప్రభావితం చేస్తుందంటే ఆశ్చర్యం లేదు. దానిలోని మొక్కలు, చెట్ల రూపంలో ప్రపంచంలో అత్యధిక కార్బన్ దయాక్సైడ్ మోతాదు ఇక్కడే నిక్షిప్తమై ఉంది. ఇంత భారీ పరిమాణంలో చెట్లు విడుదల చేసే ప్రాణవాయువు వాతావరణంలో కీలకమైనదే. నిక్షిప్తమైన కార్బన్ దయాక్సైడ్‌ని విడుదల చేయడం వల్ల వాతావరణంలో మార్పులు సంభవిస్తాయని తెలిసిందే. కానీ మానవులు అదేమీ పట్టించుకోకుండా అమెజాన్ ధ్వంస రచనకు పాల్పడుతున్నారు. అడవిని తగలబెట్టడం వల్ల అపారమైన కార్బన్‌దయాక్సైడ్‌ని విడుదల చేస్తున్నారు.

బాబోయ్ బ్రెజిల్

ఇంత ప్రముఖమైన అడవి రూపం ఈనాడు రోడ్లు, పొలాలు, ఆనకట్టలు వంటి గాట్లతో నిండిపోయింది. బ్రెజిల్‌కి అత్యంత విశాల అరణ్య ప్రాంతమని పేరుంది. దురదృష్టవశాత్తూ దానికి అత్యంత భారీ అటవీ విధ్వంసకురాలన్న పేరూ ఉంది. బ్రెజిల్‌లో ఏటా 2.7 మిలియన్ ఎకరాల అరణ్యం నేలమట్టమౌతోంది. దాదాపు 20 శాతం అమెజాన్ అరణ్యం శాశ్వతంగా అదృశ్యమైపోయింది. దాదాపు ఆస్ట్రేలియా ఖండమంతటి ఆకుపచ్చని సముద్రం వంటి అరణ్యం అంతరించిపోవడానికి కారణం?

మానవుడి మతిమాలిన పనే!

మానవుడే! అతని కార్యక్రమాలే! విలువైన కలపకోసం చెట్లు కొట్టేయడం, తమ పశువుల్ని మేపడం, వ్యవసాయం, గనుల తవ్వకాలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు... ఇటువంటి చర్యలు అడవికి ప్రత్యక్షంగా అపార నష్టాన్ని కలిగిస్తుంటే పరోక్షంగా రోడ్లు, కాలుష్యం ద్వారా అనూహ్యమైన నష్టాన్ని జంతుజాతులకూ, సున్నితమైన ప్రకృతి సమతుల్యానికీ కలిగిస్తున్నాయి.

ఇంకా విచారకరమైన విషయం ఏమిటంటే - ఇక్కడి చెట్లను తగలబెట్టడం. తమ పరిశ్రమలు నడపడానికి అవసరమైన బొగ్గుకోసం భారీ స్థాయిలో చెట్లను మట్టు పెట్టడం వల్ల ఇటు అడవి నాశనమవుతోంది. అటు వాతావరణానికీ కీడు చేసే స్థాయిలో కార్బన్‌దయాక్సైడ్ విడుదలవుతోంది. ఇది మరో అవాంఛనీయ ప్రభావం.

అయితే ఇవేవీ పట్టించుకునే దశలో మానవుడు లేడు. విశేషమేమిటంటే ఒకప్పుడు తమ తమ అరణ్యాల కలపను కొట్టి దిగుమతి చేసిన దేశాలు తమ అటవీ సంపద అంతరించిపోవడంతో అమెజాన్ వంటి అడవుల నుండి దిగుమతి చేసుకుంటున్నాయి. రాబోయే 5- 10 ఏళ్లలో ఫిలిప్పీన్స్, మలేషియా, థాయ్‌లాండ్, నైజీరియా వంటి దేశాలు తమ అటవీ సంపదను స్వయంగా సర్వనాశనం చేసుకునే దశలో ఉన్నారు. ఇప్పటికే జపాన్ విపరీతంగా కలప దిగుమతి చేసుకొంటోంది. ఇటువంటి వారి 'ఆకలి' తీర్చడానికి బ్రెజిల్ ఉవ్విళ్లూరుతోంది. కానీ అరణ్యసంపద వల్ల బ్రెజిల్, దాని చుట్టుపక్కల దేశాలు పొందిన లాభమేమీ లేదు. అభివృద్ధి చెందిన దేశాల నుండి వచ్చిన బడా వ్యాపారులు ఈ కార్యక్రమాలు చేసి నిముషాలలో అడవిని హరించేస్తున్నారు (కార్డ్‌బోర్డ్, వుడ్ చిప్ పరిశ్రమల కోసం చెట్లను చిన్న చిన్న ముక్కలుగా కోయవలసి వుంటుంది. అందుకోసం 15 టన్నుల యంత్రాలు నిముషాలలో వంద చెట్లను అగ్గిపెట్టె సైజు ముక్కలుగా కోసేస్తాయి!). స్థానికులకు అత్యంత తక్కువ ధర చెల్లించి, ధనికులు అడవిని కొల్లగొడ్తూ, చివరికి స్థానికులనే తమ వద్ద కూలీ వాళ్లుగా నియమించుకుంటున్నారు.



డార్ట్ కప్ప

కలప తరువాత బొగ్గుకోసం అడవిని నరకడం ఎక్కువ. బ్రెజిల్‌లోని ఒక పేపర్ పరిశ్రమ(జపాన్‌ది) నిర్మాణానికి 5,600 చదరపు మైళ్ల అమెజాన్ అడవిని చదును చేసి కాగితపు తయారీకి అవసరమైన పల్ప్‌వుడ్ చెట్లను నాటారు. ఆ ఒక్క పరిశ్రమ నడవటానికి చుట్టుపక్కల అడవినుండి రోజూ 2000 టన్నుల చెట్లను కాల్చి బొగ్గుగా మార్చవలసి వస్తుంది. ఆ పరిశ్రమ కోసం 3000 మైళ్ళ రోడ్లు నిర్మించారు. రోజూ 700 వాహనాలు అటూ ఇటూ తిరుగుతుంటాయి. నిత్యం ఈ కార్యక్రమాలతో ఎన్ని విలువైన మొక్కజాతులు, జంతు జాతులు ఇబ్బంది పడతాయో ఆలోచనకు అందనిది కాదు. ఇంతా చేసి, తయారైన కాగితాన్ని బ్రిటన్, బ్రెజిల్ , జపాన్ , అమెరికా, బెల్జియమ్‌కు ఎగుమతి చేస్తున్నారు!

అమెజాన్ గిరిజనులు

ఇవికాక పశువుల పెంపకం, వ్యవసాయం అరణ్యాల వునికినే ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

ఉష్ణప్రాంత దేశాలు చాలా వరకు పేద దేశాలే. ఇక దక్షిణ అమెరికాలో అవి మరీ ఎక్కువ. బ్రెజిల్ ఏటా నలభై శాతం రాబడిని అప్పులు తీర్చడానికి చెల్లిస్తుంది. బ్రెజిల్‌లో తలసరి ఆదాయం ఏటా రెండు వేల డాలర్ల కంటే తక్కువ! అయినా బ్రెజిల్, దక్షిణ అమెరికా దేశాలలోని ధనిక దేశాలలో ఒకటి. దాని పరిస్థితే ఇలా వుంటే, మిగతావాటి సంగతి?

అమెజాన్ అంతటి అద్భుత ప్రకృతి వనరును విచక్షణతో వాడుకోగలిగితే ఆర్థిక, సామాజిక అడ్డంకులను దాటడం కష్టం కాదని చాలామంది నిరూపించారు. డబ్బు కోసం అరణ్యాలను నరకకుండా ఉండేందుకు ఏదైనా మార్గం ఉంటే అరణ్య ధ్వంస రచన ఆగుతుంది. నిజానికి ఒక మార్గం ఉంది కూడా. అడవీ సంపదను- పండ్లు, గింజలు, నూనెలు, ఔషధ మూలికలు, చాక్లెట్ గింజలు వంటివి సేకరించి వాడుకుంటే దీర్ఘకాల లాభాలను పొందే అవకాశముంది (చెట్లను కొట్టి కలప వ్యాపారం చేస్తే వచ్చే స్వల్పకాలిక లాభాలకన్నా). ఒక అంచనా ప్రకారం పశువుల గ్రాసం కోసం నేలను చదునుచేసి వాడితే ఎకరా విలువ 400 డాలర్లు. అదే రబ్బరు, చాక్లెట్లు, ఔషధ మొక్కలు, పండ్లు వంటివి సేకరించి వ్యాపారం చేస్తే ఎకరానికి 2400 డాలర్లు సంపాదించవచ్చు. అదీ ప్రతి ఏడూ. అడవిని కేవలం చెట్ల లెక్కలతో కాకుండా అక్కడవున్న దీర్ఘ కాలిక విలువతో చూడటం నేర్చుకుంటే ఇది సాధ్యమౌతుంది.

ప్రకృతిపై మానవ వత్తిడి పెరుగుతూనే వుంది. గతకొద్ది కాలంలో అది మరీ ఎక్కువైపోయింది. ఇరవై ఏళ్ల క్రితం నుండీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మూడింతలు పెరిగితే, మానవ జనాభా 30 శాతం పెరిగింది. ఈ భూమ్మీద ప్రతి వస్తువు వాడకం పెరిగింది.

“ప్రపంచానికి ప్రమాదాలు ఇంధన సమస్య, ఆర్థిక మాంద్యం, అణుయుద్ధాలు కావు. అవి ఎంతోకొంత కాలానికి సరిదిద్దుకోగలిగేవే. కానీ మిలియన్ల సంవత్సరాలైనా సరే తిరిగిపొందలేనివి జీవ వైవిధ్యం, ప్రకృతి సంపదలు. ఈ తప్పిదాలకు మన ముందు తరాల వారు మనల్ని క్షమించక పోవచ్చు” అని ఎడ్వర్డ్ విల్సన్ అనే పులిట్జర్ బహుమతి గ్రహీత వ్యాఖ్యానించాడు. ఎనభయ్యవ దశకంలో చేసిన ఈ వ్యాఖ్య ఇంకా తాజాగానే ఉంది. అవనిపై అద్భుత అరణ్యమైన అమెజాన్‌ని రక్షించుకోలేకపోతే, విల్సన్ వ్యాఖ్యలు నిజమయ్యే అవకాశం ఎక్కువగా ఉంది.

అనూహ్య జీవ వైవిధ్యం

ఆఫ్రికా, ఆసియా ప్రాంత అడవులకన్నా అమెజాన్‌లో జీవవైవిధ్యత ఎక్కువ. మనకి తెలిసిన ప్రతి పది జీవ జాతులలో ఒకటి అమెజాన్‌లో నివసిస్తుంది! అందువల్ల అత్యంత భారీ జీవ సముదాయం ఉండే ప్రాంతంగా అమెజాన్ పేరుపొందింది.

ఇందులో సుమారు 2.5 మిలియన్ కీటక జాతులున్నాయి. లెక్కకు మించిన మొక్క జాతులున్నాయి. దాదాపు 2000 పైచిలుకు పక్షులు, క్షీరదాలున్నాయి. ఇప్పటివరకూ కనీసం 40,000 మొక్క జాతులు, 3000 చేపజాతులు, 1300 పక్షి జాతులు, 427 క్షీరదాలు, 428 ఉభయ చరాలు, 378 సరీసృపాలు ఇక్కడ శాస్త్రీయంగా వర్గీకరించబడ్డాయి. శాస్త్రవేత్తలు 1,28,843 అకశేరుకాలని (వెన్నెముక లేని జీవులు) ఇక్కడే గుర్తించారు.

మొక్కలు, వృక్షాల విషయానికొస్తే అమెజాన్ వాటి పుట్టినిల్లని చెప్పుకోవచ్చు. అంత వైవిధ్యత వుందిక్కడ. ఒక చదరపు కిలోమీటరు పరిధిలో పరిశోధకులు కనిపెట్టారు. ఇప్పటి వరకూ అమెజాన్‌లో 43,8000 జాతుల మొక్కలను రిజిస్టరు చేశారు. ఇంకా గుర్తించవలసి ఉండటం విశేషం.

అనకొండ వంటి భయంకరమైన పాములు, విద్యుత్ షాక్‌తో ప్రాణాలు తీయగల ఎలక్ట్రిక్ ఈల్ చేపలు, మానవుల్ని కొరికి తినగల పిరానా చేపలు, కాప్సూల్ అంత సైజున్నా అరడజను మానవులను చంపే శక్తివంతమైన విషమున్న డార్ట్ కప్పలు, క్షీరదాలు రక్తాన్ని తాగే వాంపైర్ గబ్బిలాలు వంటివి అమెజాన్‌లో ఉన్నాయి. ఇక మలేరియా, ఎల్లో ఫీవర్, డెంగీ వంటి వ్యాధులు వ్యాప్తి చేసే కీటకాలు, అసలు ఆ వ్యాధుల్ని కలిగించే సూక్ష్మ జీవులు కోకొల్లలు.

అమెజాన్‌కీ కరువు

మూడేళ్ల క్రితం, 2005లో వందేళ్లలో లేనంతటి తీవ్ర కరువు అమెజాన్ ప్రాంతంలో ఏర్పడింది. అటువంటి కరువును ప్రస్తుత అరణ్యం మూడేళ్లకు మించి భరించలేదని ఆ తరువాత చేసిన పరిశోధనలు తెలిపాయి. అరణ్యాలను నరికివేయడం, కార్బన్ డయాక్సైడ్ అధికం కావడం, ఉష్ణోగ్రతలు పెరగటం, వర్షాభావం వంటివి అమెజాన్‌ను సైతం ఎడారిగా మార్చవచ్చని హెచ్చరించాయి.

అమెజాన్ నది

అమెజాన్ నది ప్రపంచంలో అతి పెద్ద నది కాదు. నైల్ తరువాత రెండవ స్థానంలో అమెజాన్ ఉంది. ఆండీస్ పర్వతాలలో మొదలై దక్షిణ అమెరికాలో 4000 మైళ్ల ప్రయాణం సాగింది. బ్రెజిల్‌లోని బెలెం దగ్గర అట్లాంటిక్ మహాసముద్రంలో కలుస్తుంది. అక్కడ అది కొన్ని సార్లు 300 మైళ్ల వెడల్పు రూపం దాల్చుతుంది. భూభాగంలో కూడా అది 7మైళ్ల వెడల్పులో నడుస్తుంది. అమెజాన్ నదిలోతు కూడా ఎక్కువే. సముద్ర ఓడలు ఈ నదిలో ప్రయాణించగలవు.

అమెజాన్‌కి 1100 శాఖలున్నాయి. వాటిలో 17శాఖలు వెయ్యి మైళ్ల కన్నా పొడవున్నవే. భూమ్మీది మొత్తం మంచినీటిలో 2/3వభాగం అమెజాన్ నదికి సంబంధించిందే. అందుకే ఇది పొడవులో ప్రపంచంలో రెండవ నదే అయినా నీటి మోతాదులో, వెడల్పులో దీని సాటి మరేదీలేదు.

అమెజాన్ నది సెకనుకు 60 మిలియన్ గాలన్ల మంచినీటిని సముద్రంలోకి వదులుతుంది. అంత మంచినీటివల్ల సముద్రతీరం నుండి 100 మైళ్ల లోపలి వరకూ కాస్త తక్కువ ఉప్పగా ఉంటుంది!



హిప్నో కమలాకర్

ఫోన్ నెం:9390044031

ఎలా చదవాలి?

నేను పదవ తరగతి చదువుతున్నాను. సరిగా చదవలేకపోతున్నాను. అనాసక్తివల్లో, ఏకాగ్రతాలోపం వల్లనో, మతిమరుపు వల్లనో చదివినవి గుర్తుండటం లేదు. ప్రతి పరీక్షలో సరిగా రాయలేకపోతున్నాను. నేను కర్నూల్ హాస్టల్‌లో చదువుతున్నాను. అంకుల్ నేను మొదట ఎలా చదవాలి? ఎలా అర్థం చేసుకోవాలి?

సుకన్య, హైదరాబాద్.

నువ్వు ఏ రోజు చెప్పిన పాఠాలు ఆరోజే చదవాలి. అర్థం కాకపోతే టీచర్లని అడిగి చెప్పించుకుని అర్థం చేసుకొని చదవాలి. విరామం ఇచ్చి చదవటం వల్ల ఎక్కువ విషయాలు నేర్చుకోగలుగుతావు. 7 రోజులకి, 15 రోజులకి, నెల రోజులకి అలా పదేపదే చదవటం వల్ల బాగా గుర్తుండిపోతాయి. ఇష్టంగా చదవండి. చదవాలనే తపన. వేగంగా చదవటం, రాయటంపై దృష్టి పెట్టు. కొత్త కొత్త విషయాలను నేర్చుకోవడానికి ప్రయత్నించు. వీటన్నింటిని సమర్థవంతంగా నిర్వర్తించడం వల్ల పరీక్షలు చక్కగా రాయగలుగుతావు.

ఎంత చదివినా తరగదు

డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాను. ఎంత చదివినా ఇంకా మిగిలిపోతున్నాయి. టైమ్ సరిపోవడం లేదు. నేను పాసవుతానా లేదా అని అనుమానం పట్టుకుంది. సలహా ఇవ్వగలరు.

ప్రసాద్, వరంగల్.

మీరు పది, ఇంటర్ పాస్ అయ్యారు కాబట్టి డిగ్రీలోకి వచ్చారు. మీలో చక్కని శక్తి ఉంది. సమయాన్ని సరిగ్గా వినియోగించుకునేలా ప్రణాళిక తయారు చేసుకోండి. ఏం చేయాలో ఎటునుండి మొదలుపెట్టాలో తెలియక చదవటాన్ని వాయిదా వేయకండి. మీరు అధికంగా ప్రాధాన్యతను ఎకడమిక్ పనులకే ఇవ్వండి. స్టడీ అలవాట్లు మార్చుకోండి. స్నేహితులతో టైమ్ వేస్ట్ చేయకుండా చదవటానికి టైమ్ వినియోగించుకోండి. టైమ్ ప్రకారం ప్రతిరోజూ చదవటానికి ప్రయత్నిస్తే కొన్ని రోజుల్లోనే తక్కువ టైమ్‌లో ఎక్కువ విషయాలు చదవగలుగుతారు. మీరు అనుకున్న ప్రకారం ప్రతిరోజూ మీ కోర్సును పూర్తి చేయండి. అప్పుడు పరీక్ష సమయంలో ఒత్తిడి ఉండదు. మీకున్న సమయాన్ని తెలివిగా ప్లాన్ చేసుకుని సక్సెస్‌ఫుల్‌గా ఉపయోగించుకుంటే పరీక్షలు చక్కగా పాస్ అవుతారు. ఆల్ ది బెస్ట్.

ఏకాగ్రత వుండదే

నా వయసు పదహారు. పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నాను. కానీ ఏకాగ్రత ఉండటం లేదు. అటు టీచర్లు, ఇటు తల్లిదండ్రులు ఇద్దరూ తిడుతున్నారు. నాకు అసలు ఏమీ తోచటం లేదు. సలహా ఇవ్వగలరు.

మహేష్, భీమవరం.

ఏకాగ్రతను సాధించటం అసాధ్యమేమీ కాదు. ప్రతిరోజూ ఒక అలవాటుగా సంతరించుకునే లక్షణం. శ్రద్ధ, ఆసక్తి ఉంటే ఏకాగ్రత మీ సొంతం. చదువు యొక్క ప్రయోజనాన్ని గర్తించి ఆ లక్ష్యం దిశగా మీ మైండ్‌ను రీప్రోగ్రామింగ్ చేసుకుంటే దృష్టిని కావాల్సిన విషయంపై కేంద్రీకరించడం ఒక సహజ లక్షణంగా మారిపోతుంది. స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోండి. మీ లక్ష్యం ఎప్పుడూ మీ కంటి ముందు కన్పించే వస్తువులా వుండాలి. పాఠ్యాంశాలు అర్థం కాకపోతే అర్థం చేసుకుని చదవండి. ప్రతిరోజూ ఒక నిర్ణీత సమయంలోనే చదువుకోవాలన్న నియమం పెట్టుకోండి. ఆ సమయంలో మిమ్మల్ని ఎవరూ కలవకుండా, మీ ఏకాగ్రతను చెడగొట్టకుండా జాగ్రత్త పడండి. చదివేముందు శ్వాసక్రియ వ్యాయామం చేయండి.



రెండు నిముషాల పాటు మీ మనసుని, శరీరాన్ని పూర్తిగా రిలాక్స్ కానివ్వండి. మీరు పూర్తి చేసిన కోర్సును మీఫ్రెండ్స్‌తో చర్చించండి. ఆ కోర్సుకు సంబంధించి పరీక్షల్లో రాయగల కామన్ ప్రశ్నలపై అవగాహన పెరుగుతుంది. పాజిటివ్‌గా ఆలోచిస్తూ మిమ్మల్ని మీరు ఉత్తేజపరచుకోండి.

ఏం చదివితే జాబ్ గ్యారంటీ...

ప్రస్తుతం గ్రూప్ 2 ప్రిపేర్ అవుతున్నాను. కానీ సరైన మెటీరియల్ లేదు. గ్రూప్ 2 ఫస్ట్ అటెమ్ట్‌లో రావాలంటే చాలా కష్టపడాలి. ఫలితం దగ్గరికి వచ్చిపోవచ్చు. గ్రూప్‌కు ప్రిపేర్ అవుతూ డి.ఎస్.సి మీద దృష్టి పెడితే బాగుంటుందా. ఎందుకంటే తప్పక జాబ్ వస్తుందా. సరైన పరిష్కారం ఇవ్వగలరు.

జీవన్, ఖమ్మం.

సమస్యను పరిష్కరించటంలో కొన్ని ప్రాథమిక విషయాలను దృష్టిలో పెట్టుకోవాలి. అలాగే కొన్ని నిబంధనలను ఏర్పరచుకోవాలి. వాటిని మనసా వాచా కట్టుబడి ఉండాలి. ఈ రోజుల్లో ఏ పుస్తకాల షాపుల్లో అయినా సబ్జెక్టుకి మెటీరియల్ దొరుకుతుంది. చాలా కష్టపడాలి. ఫలితం రాదు అనే నెగిటివ్ స్టేట్‌మెంట్లను విడనాడండి. డి.ఎస్.సి కి ఇంకా సమయం ఉంది. కాబట్టి గ్రూప్ మీద దృష్టి పెట్టండి. గ్రూప్‌కు చదివిన మెటీరియల్ డి.ఎస్.సి కి కొంత ఉపయోగపడుతుంది. కాబట్టి అనవసరంగా ఆలోచిస్తూ సమయం వేస్ట్ చెయ్యకుండా గ్రూప్ 2కి ప్రిపేర్ అవ్వండి. మీరు మీ సామర్థ్యాన్ని గుర్తించండి. మీపై మీరు ఆశాజనకంగా ఉండండి. నమ్మకంతో చదవండి. విజయం మీదే.

ఆటో బోల్తా పడిన దగ్గరనుంచే అలా...

నా వయస్సు 19 సంవత్సరాలు. ఒక రోజు ఆటోలో ప్రయాణం చేస్తుంటే అది బోల్తా పడింది. 30 రోజులు బాగానే వున్నాను. తర్వాత ఆలోచనలలోకి జారిపోవడం, మనస్తాపానికి గురికావడం జరిగింది. దయచేసి మీరే తగిన మార్గం చూపించగలరు.

ఆంద్రూస్, పత్తికొండ.

మీరు న్యూరో ఫిజీషియన్‌ను కలిస్తే మీ తలను స్కాన్ చేసి పూర్తి వివరాలు చెపుతారు. బాగానే ఉందని డాక్టర్ చెబితే కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ దగ్గరకు వెళ్లండి. పడటం వల్ల జరిగిందా లేక ఏదైనా సమస్య ఉండి అలా ఆలోచిస్తున్నారా అని కౌన్సెలింగ్ చేసి చెబుతారు.



చూద్దామా

ఆనాటి వైభవ చిహ్నం ఆగ్రా

మొఘలుల రాజధానిని ఢిల్లీకి మార్చేవరకూ, రాజపీఠం ఆగ్రానే. దానికి చిహ్నంగా ఆనాటి వైభవాలకూ, వేదనలకూ ప్రతిరూపంగా నిలిచివుంది ఆగ్రా ఖిల్లా. ఇది కూడా యమునా తీరానే ఉంది. ఒక పక్క ఉప్పొంగి ప్రవహించే జీవనది యమున. దీని వల్ల కోట ముట్టడికి గురియైనా, నీటి కొరత ఉండదు. అక్బర్ కాలంలో అతని గుర్రపు సాహసకృత్యాన్ని చిరస్మరణీయం చేయడానికి అక్కడ దాని విగ్రహం నెలకొల్పాలని ఆదేశించాడట. ఎర్ర రాతితో మెడవరకూ మలచిన గుర్రపు విగ్రహాన్ని ఇప్పటికీ మనం చూడవచ్చు. ఇలాంటి ఎన్నో విశేషాల గురించి ఈవారం తెలుసుకుందాం.



విశాలమైన పచ్చిక పరచి మొదటగా మనకెదురయ్యేది జహంగీర్ మహల్. ఈ లాన్ మధ్యలో రాతితో మలచిన స్నానాల తొట్టె ఒక కప్పు ఆకారంలో ఉంటుంది. ఇది 5 అడుగుల ఎత్తు, 4 అడుగుల లోతు, 25 అడుగుల చుట్టుకొలతతో ఉంది. లోపలికి దిగటానికి మెట్లు అమర్చారు. దీన్ని జహంగీర్ తన భార్య నూర్జహాన్‌కు బహూకరించాడట. దీనిలో సగం వరకూ గులాబీ రేకులు నింపి, దానిపై నీరు చిమ్మేవారట. ఇలా తాజా పూలరేకుల మీద వేడి నీరు చిమ్మటం వల్ల గులాబీ అత్తరు ఏర్పడటం ఆవిడ గమనించిందట. ఆ విధంగా ఈ గులాబీ అత్తరే రాజ ప్రాసాదంలో అత్యంత ఆదరణ పొందింది. ఈ మహల్ రెండంతస్థుల ప్రాసాదం. ఎర్రరాతితో తెల్లని పాల రాయి పొదిగి తీర్చిదిద్దిన అలంకరణతో, రెండు పక్కలా అష్టభుజాకారంలో మూడంతస్థుల టవర్లు, ప్రవేశ మార్గం అందాలు దిద్దిన ఆర్చీలతో, పై అంతస్థు వరుసగా అమర్చిన కిటికీలు బాల్కనీలతో చూడ ముచ్చటగా ఉంటుంది. పడమటి వైపున్న గదిలో పెద్ద పెద్ద పూజా వేదికలున్నాయి. అక్బరు జోదాబాయిని వివాహమాడిన నాటి నుంచీ, వీరు రాజపుత్ర స్త్రీలను వివాహమాడేవారు. ఇదొక రాజకీయ బాంధవ్యం. వారు తమ హిందూ ధర్మాన్నాచరించుకోవడానికి పూర్తి స్వేచ్ఛ వుండేది. అందుకొరకే ఈ పూజా వేదికలు. ఈ రాజపుత్ర స్త్రీల సంతానమే తరువాత చక్రవర్తులుగా రావడం ఆనవాయితీగా ఉండేది. ఇది వారి విశాల దృక్పధానికి, రాజనీతి చతురతకు నిదర్శనం. ఇక్కడ మధ్యనున్న గది గ్రంథాలయం. ఉత్తర దిశగానున్న హాలు జహంగీర్ నివాసం. తరువాత బ్రిటీష్ వారి కాలంలో ఇక్కడ గవర్నర్ జె. ఆర్. కాల్విన్ నివసించాడట. తరువాత వ్యాధిగ్రస్థుడైన అయనిక్కడే మరణించారు. ఆయన సమాధి దివానీ ఆమ్ కెదురుగా మనకిప్పుడు కనిపిస్తుంది.

ఆరామ్ ఘర్

విశాలమైన పాలరాతి మందిరం ఆరామ్ ఘర్. మధ్య పెద్ద హాలు, దాని కిరుపక్కలా రెండు గదులున్నాయి. షాజహాన్ తన కుమార్తెలు జహనారా, రోషనారాలకు 1636లో దీన్ని నిర్మించాడట. ఇక్కడ గోడల మీద చిత్రకళ, రేఖా విన్యాసం, పుష్పాకృతులు, అద్భుతంగా వుంటాయి. ఒకప్పుడు వీటి పై కప్పుకు బంగారు రేకు అమర్చి ఉండేదట. మధ్య హాలులో మయునా తీరం వైపుకు పాలరాతి జాలీలనమర్చి వాటిపై అతి సన్నటి పాలరాతి నమర్చారు. ఎంత పలుచని రాయంటే దీనిగుండా వెలుతురు లోనికి ప్రవేశిస్తుంది. వేసవిలో వేడికూడా లోపలికి రాదు. దీనినిప్పుడు ఖాస్ మహల్ అంటున్నారు. ఈ హాలులో తీరిక వేళల్లో షాజహాన్ పుస్తక పఠనం, చిత్రలేఖనంతో గడిపేవారట. ఆసమయంలో చక్రవర్తికి తమ గానం వినిపించడానికి కళాకారులు, రాజ పరిచారికలతో ఇది కళకళలాడుతూ, నీటి





యంత్రాలు వెదజల్లే చల్లదనంతో, పుష్పవాటిక నుండి కమ్ముకునే సౌరభాలతో ఉండేదట.

శీష్ మహల్

రెండు పెద్ద గదులతో ఉండే అద్దాల మందిరం. లోపల జలకాలాటలకు, స్నానాలకు పెద్ద పెద్ద పాలరాతి కొలనులూ, వీటి గోడలకు, పై కప్పులకు చిన్న చిన్న అద్దాలు వివిధ కోణాలలో అమర్చి ఉంచారు. ఇక్కడొక అగ్గిపుల్ల గీస్తే ఆ వెలుగు పరావర్తనం చెంది కాంతి వివిధ కాంతులతో కనిపిస్తుంది. ఇది ప్రత్యేకంగా రాణివాసపు స్త్రీలకు మాత్రమే.



ఇక్కడొక చిన్న కథ ఉంది. ఔరంగజేబు కాలంలో మన తోటరాముడి వంటి సాహసవంతుడు రాకుమారిని కలుసుకునేందుకు ఇక్కడకి వచ్చాడట. ఈవిషయం తెలిసిన ఔరంగజేబు ఆప్రదేశానికి వచ్చేప్పటికి రాకుమారి ఆతోటరాముణ్ణి నీళ్లను వేడి చేయటానికి సిద్ధంగా ఉంచిన పెద్ద కాగులో దాచిందట. అది కనిపెట్టిన చక్రవర్తి ఆ నీరు బాగా మరిగేవరకూ అక్కడే పచార్లు చేస్తూ చాలా సేపు ఉన్నాడట. ఈలోపు పాపం ఆ తోటరాముడు ఆ నీళ్లలోనే ఉడికి చనిపోయాడని చెబుతారు.

రాజమందిరం

ఇది షాజహాన్ ముంతాజ్ కోసం నిర్మించిన మందిరం. ఆమె జీవితమంతా ఈ రాజమందిరంలోనే గడిపింది. ఔరంగజేబు షాజహాన్‌ను బంధించింది కూడా ఇక్కడే.

1657లో షాజహాన్ ఆరోగ్యం దెబ్బతింటే పెద్ద కుమారుడు రాజ్యాధికారాన్ని చేపట్టాడు. మిగిలిన ముగ్గురు కొడుకులకూ ఇది నచ్చలేదు. దాంతో అంతర్గత పోరాటాలు, యుద్ధాల అనంతరం ముగ్గురు సోదరులను అంతమొందించి ఔరంగజేబు స్వయంగా తనను తానే చక్రవర్తిగా చెప్పుకున్నాడు. తండ్రికి బయటి ప్రపంచంతో సంబంధంలేకుండా ఏకాంత నిర్బంధం విధించాడు. చివరి దశలో షాజహాన్‌ను కలుసుకున్నది ఇద్దరే. వారు ఒకరు తన కూతురు జహనారా, మరొకరు వైద్యుడు. చివరకు తండ్రిని ప్రార్థనకు కూడా బయటకు పంపడం ఇష్టంలేని ఔరంగజేబు ఒక మసీదును కూడా ఏర్పాటు చేశాడు. అదే నగీనా మసీదు. ఔరంగజేబు ఇక్కడ తనకు ఏమీ తోచటం లేదనీ, సమయం గడవటం కష్టంగాఉందనీ, తన మనుమల సంరక్షణ, చదువు బాధ్యతలను అప్పగించమంటే తన తండ్రికి ఇంకా రాజ్యాధికార కాంక్ష తగ్గలేదని హేళనగా మాట్లాడాడట. షాజహాన్ కుమార్తె మాత్రమే తన తండ్రిని చివరి దశలో ప్రేమతో చూసుకుందంటారు. అక్కడ నుండే మైలున్నర దూరంలో కనిపిస్తున్న తాజ్ మహల్‌ను చూస్తూ ముంతాజ్‌తో గడిపిన క్షణాలను గుర్తుకు తెచ్చుకునేవాడు. షాజహాన్‌కు చూపు తగ్గి తాజ్ మహల్‌ను సరిగా చూడలేకపోవడంతో రాజవైద్యుడు తాజ్ చూడటానికి ఒక కటకాన్ని ఏర్పాటు చేశాడు. ఇప్పటికీ దానిలోనుండి మనం కూడా తాజ్‌ను వీక్షించవచ్చు. చివరికి షాజహాన్ చనిపోయిన తర్వాత కూడా ఆయన దేహాన్ని అంతఃపుర వీధుల్లోకి తీసుకురాకుండా రహస్యంగా తాజ్‌మహల్ పక్కనే సమాధి చేశారు.

దివానీ ఖాస్

ప్రముఖులను, పెద్ద వారిని కలుసుకోవడానికి ఏర్పాటు చేసిన మందిరం. ఇక్కడ రాళ్లతో చెక్కిన నగిషీలు తాజ్ మహల్‌ను తలపింపచేస్తాయి. విశాలమైన హాలు చుట్టూ ఉన్న స్థంబాలు చాలా సున్నితంగా ఉన్నాయి. విశాలమైన పాలరాతి వేదిక, దానికి రెండు పక్కలా నల్లపాలరాతితో చేసినదొకటి, తెల్లపాలరాతితో చేసినదొకటి రెండు వేదికలుండేవి. జహంగీర్ రాజలాంఛనాలను ఈ వేదికపైనే స్వీకరించాడు. ఈ వేదిక కిందే రాజ సంపదంతా దాచేవారు.

దివానీ ఆమ్

ఇది ప్రజాదర్బార్. ఇక్కడున్న కట్టడాలన్నింటిలోకి ఇదే పెద్దగా కనిపిస్తుంది. కోటలో తూర్పు భాగాన ఎత్తయిన పునాది మీద 40 పాలరాతి స్థంబాలమీద దీన్ని నిర్మించారు. ముందు భాగంలో నాలుగు స్థంబాలుగానూ, పక్కన రెండేసి స్థంబాలు కలిసినట్టుగా ఉంటాయి. ఇలా నిర్మించటం వల్ల చక్రవర్తి సభలోని ప్రజలను అందరినీ స్పష్టంగా చూడగలిగేవారు. పడమట వైపున్న భేరీలు చక్రవర్తి రాకకు గుర్తుగా మోగించేవారు. ఆయన నెమలి సింహాసనాన్ని అధిష్టించగా ఒకపక్కన ఉన్న బాల్కనీలో వారి కుమారులూ, పరివారమూ, రెండో పక్క పాలరాతి తెరల వెనుక రాణివాసపు స్త్రీలు కూర్చునేవారు. ఇతర దేశాల దౌత్యాధిపారులూ సామంతులూ ఎవరి స్థానంలో వారు ఆసీనులైతే హాలు బయటున్న ప్రదేశంలో అధికారులూ, సైన్యాధికారులూ ఉండేవారు. కింద సామాన్య ప్రజలు నిలబడేవారు. చక్రవర్తి ఆసనానికి కొంచెం దిగువున పాలరాతి పీఠంపై కూర్చుని మహామంత్రి ప్రజలు విన్నపాలు వినిపిస్తుంటే, చక్రవర్తి ఆదేశాలు జారీ చేసేవాడు. ఇక శుక్రవారమైతే బంగారు ఆభరణాలను అలంకరించిన ఏనుగునధిరోహించి ప్రార్థనలకు మసీదుకు తన పరివారంతో చక్రవర్తి వెళ్లేవారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన నెమలి సింహాసనం షాజహాన్ కాలం తరువాత ఢిల్లీలోని ఎర్రకోటకు తరలించారు.

మచ్చీ భవన్

దివాన్ ఆమ్ మట్టం కింద భూమిలో ఉన్న భవనం ఇది. సంపన్నుల కోసం వారానికోసారి సంత నిర్వహించేవారట. దీన్నే మీనా బజార్ అంటారు. అప్పట్లో ఇక్కడ దొరకని వస్తువంటూ ఉండేది కాదు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో చక్రవర్తే స్వయంగా ఇక్కడికి వచ్చి తనకు కావలసిన వస్తువులను కొనేవారంటారు. ఔరంగజేబు కాలంలో దీన్ని మూసేసి కుండీల్లో చేపలు పెంచే ఏర్పాటు చేశాడట. అప్పటినుండి ఇది మచ్చీభవన్‌గా మారింది.



ముత్యాల మసీదు

ప్రపంచంలోనే పెద్ద మసీదు ఇది. దీన్ని కోటలో అన్నింటికంటే ఎత్తైన ప్రదేశంలో నిర్మించారు. ఇది చూడ్డానికి ఇటుకల కట్టడంలా కనిపించినా లోపలంతా పాలరాతితో నిర్మించారు. విశాలమైన హాలుతో కిందికి మెట్లున్నాయి. ఇలాగే కిందికి దిగితే నాలుగవ హాలులో పడమటి వైపున 46 అడుగుల లోతున, మూడువరుసల పాలరాతి స్థంబాలమీద అసలైన మసీదు ఉంది. ఇక్కడ తెల్లటి పాలరాళ్లపై పసుపు పచ్చని పాలరాతితో పట్టీలుగా ఏర్పాటు చేసి ఒక్కొక్కరు విడివిడిగా ప్రార్థనలు చేసుకోవడానికి ఏర్పాటు చేశారు. దీనికి రెండు వైపులా పాలరాతి పరదాలతో అంతఃపుర స్త్రీలకు ఏర్పాటు ఉంది. వెలుపల నాలుగు వైపులా అష్టభుజాకారంలో మినార్లు, వాటిమీద గోళాకారపు మకుటాలనమర్చారు. ఇక్కడ స్థంబాలను కలుపుతున్న ఆర్చీలు, వాటి పైకప్పు ప్రత్యేకమైన రంగులు లేకపోయినా, తెల్లని పాలరాయిపై కనిపించీ కనిపించకుండా చెక్కిన ఆకృతులు చూపరులను ఇట్టే ఆకర్షిస్తాయి.

తెలుసుకుందామా...

అమెరికా బుడ్డోళ్ల ఆలనా పాలనా చూసే నానీ...

భార్యాభర్తలిద్దరూ ఉద్యోగస్తులైతే... పిల్లల సంరక్షణ బాధ్యత చూసేవారులేకపోతే... ఎంత ఇబ్బందిగా వుంటుందో మనకు తెలీనిదేముంది? క్రష్షులనూ... బేబీ కేర్ సెంటర్లనూ... గురించి వాకబు చేసి పిల్లలకు ఎక్కడైతే బావుంటుందో తెలుసుకుని పంపిస్తుంటాం. మరి అమెరికాలో అయితే ఏం చేస్తారు? అక్కడ పిల్లల బాధ్యత చూసేవారిని ఏమంటారు? వారిని పనిలోకి కుదుర్చుకునేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటారు? వంటి పలు ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం.

ముక్తవరం వసంత కుమారి

అమెరికాలో పిల్లల సంరక్షణ చూసేందుకు "నానీ"లనుగానీ దేకేర్ సెంటర్లనుగానీ, బేబీ సిట్టర్లనుగానీ ఏర్పాటు చేసుకుంటారు. అమెరికాకు ఎవరైనా (ఇండియా నుండి) తల్లిదండ్రులు వెళ్తున్నారంటే మనవరాళ్ళ, మనవల సంరక్షణకు వెళ్తున్నట్లే భావిస్తారు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేయటం వాళ్లకు తప్పనిసరి. మనుషులు కరవు. అంటే దేశం విడిచి వచ్చి పిల్లలను చూసుకునే బంధువులు వుండరు. అమ్మమ్మలు, నానమ్మలు పిల్లలకు రెండుమూడేళ్ల వరకు చూడగలరు. ఎందుకంటే ప్రతి ఆరు నెలలకొకసారి రావాలన్నా వెళ్లాలన్నా వాళ్లకూ ఇబ్బందే. అందుకే పిల్లలకు రెండేళ్లు రాగానే దేకేర్ సెంటర్లలో గానీ, బేబీ సిట్టర్లనుగానీ, నానీలనుగానీ



ఇంట్లో ఏర్పాటు చేసుకుంటారు.

నేను అమెరికాలో వున్న మనవరాలు కోసం వెళ్లినప్పటికి తనకు రెండేళ్లు. నానీని ఏర్పాటు చేయాలని కూడా నిశ్చయించుకున్నారు. కాంట్రాక్టు పద్ధతిలో అమెరికన్ నానీని ఏర్పాటు చేయాలంటే కొన్ని ఏజెన్సీల ద్వారా (కొన్ని వెబ్‌సైట్‌లలో) సమచారం సేకరించి, వాళ్ల గత చరిత్ర, బయోడేటా, అనుభవం, వారికి నేర ప్రవృత్తి వుందా? వంటి విషయాలను తెలుసుకుని వారిని ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసుకుంటారు. నాకూ కుతూహలంగా వుండి అన్ని విషయాలు ఎలా సేకరిస్తారో తెలుసుకున్నాను.

మనకు దేకేర్ సెంటర్లు మాత్రమే తెలుసు. ఇంట్లో బేబీ సిట్టర్లుగానీ, కాంట్రాక్టు పద్ధతిలో పిల్లల సంరక్షణ బాధ్యత చూసే నానీలు గానీ... గంటల ప్రకారం పని చేస్తారనీ...అదీ ఏజెన్సీల ద్వారా సంస్థలను సెలెక్టు చేసుకుని వారిని ఇంటర్వ్యూలు చేస్తారనీ చెప్తే మనకు కొత్తగా వుంటుంది. బేబీ సిట్టర్స్ పార్ట్ టైమ్ జాబ్ లాగా ఇన్ని గంటలని చేస్తారు. నానీ లైతే కాంట్రాక్టు పద్ధతుల్లో సంవత్సరం లేదా రెండు సంవత్సరాల పాటు పనిచేస్తారు. అదీ వారంలో 5 రోజులు రోజుకి 8 నుంచి 10గంటల వరకు పని చేస్తారు. రెడ్‌క్రాస్ సంస్థల లాంటి వాళ్లు బేబీ సిట్టర్లు, నానీలకు శిక్షణ ఇస్తారు. పిల్లలకు వయస్సుని బట్టి వారికి ఎలాంటి ఆటలు ఆడించాలి? మనో వికాసానికి దోహదపడే ఆటలు, ప్రాథమిక సంరక్షణ ఇవ్వటం, యాక్సిడెంట్ నివారణకు సహాయపడే అంశాలు... మొదలగు అంశాల్లో శిక్షణనిస్తారు (ఎమర్జెన్సీలో 911 కి కాల్ చేయడం లాంటివి కూడా). బిడ్డల సంరక్షణ అందించే సంస్థల్లో, ప్రొఫెషనల్ ప్లేస్‌మెంట్ సర్వీసుల్లో నానీలు రిజిష్టర్ చేయించుకుంటారు. ఇ.నానీ.సోర్స్.కామ్ అనే నానీల ఏజెన్సీ వుంది. అటువంటి సంస్థల ద్వారా నానీల నేర ప్రవృత్తి గురించి తెలుసుకోవచ్చు. వాళ్ల సోషల్ సెక్యూరిటీ నెంబరు ఇస్తే ఆ సంస్థ వాళ్లే వాళ్ల గత చరిత్ర, సమాచారమంతా మనకు ఇస్తారు. మంచి సంరక్షకులుగా పేరొందితే నానీలకు ఆ సంస్థ ద్వారా గుర్తింపు వుంటుంది. కనుక నిజాయితీ, నమ్మకంతో పని చేస్తారని నమ్మకం కుదురుతుంది. ఇక్కడ దీర్ఘకాలిక కాంట్రాక్టు పద్ధతిలో పిల్లల సంరక్షణకు ఎంత ప్రాధాన్యతనిస్తారో నానీలకు కూడా అంతే ప్రాధన్యతనిస్తారు. ఇన్‌కమ్‌టాక్స్, సోషల్ సెక్యూరిటీ, మెడికేర్ టాక్స్ కట్టాల్సి వుంటుంది. వాళ్లకు సెలవులు, ఇతర బెనిఫిట్స్ ఇస్తూ వారానికి 300 డాలర్ల నుంచి 1200 డాలర్ల వరకు ఇవ్వాల్సి ఉంటుంది. కొన్ని నగరాల్లో వారానికి 30 గంటలు పనిచేస్తే ఫుల్‌టైం జాబ్ లాగా నిర్ణయిస్తారు. ఒక హోస్ట్ లాగా వుండి

మనకు సేవలు అందిస్తారు. నమ్మకంగా పనిచేస్తే ఎక్కువ కాలం నానీగా మనగలుగతారు. ఒక వేళ కాంట్రాక్టు మధ్యలో నానీ జాబ్ వదలి వెళ్లాల్సివస్తే రెండు వారాల ముందే నోటీస్ ఇవ్వాల్సి వుంటుంది.

మేరీ పాపిన్స్ మాటల్లో "నానీ" అంటే బిడ్డను లాలించి జోలపాడి, మనో వికాసానికి దోహదం చేసే వారే.

'పసివాడికి నేనున్నాను' అనే భద్రతను కల్పిస్తూ గుండెలకు హత్తుకుని పిల్లల సంరక్షణ జరిగినప్పుడే ఆ బిడ్డ తల్లిదండ్రులకు ఆనందం.

నానీలను ఆయా సంస్థల ద్వారా ఇంటర్వ్యూ చేసుకొని సెలెక్టు చేస్తారు. మరీ ఎక్కువ వయసువారు కాకుండా, అనుభవమున్న వారిని, పిల్లలను ఇష్టపడి చనువుగా మెలిగేవారిని ఎంపిక చేసుకుంటారు. ఇంటర్వ్యూలో ముఖ్యంగా అనుభవం, ఇంతకుముందు పని చేసిన తీరు, ఫస్ట్ ఎయిడ్ గురించిన జ్ఞానం వున్నదా? డైపర్ సక్రమంగా మార్చుతారా? వాళ్లుండే ప్రాంతం, అడ్రెసు, కారు ఉపయోగిస్తారా? పిల్లలను బయటికి తీసుకొని పోవడంలో శిక్షణ వంటి విషయాలన్నీ చూసుకుంటారు. అగ్రిమెంట్ రాసుకుంటారు. వాళ్ల పెంపుడు జంతువులను తీసుకొని రాకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.

నానీలు జాబ్‌లో చేరిన రోజునే ఒక టైమ్‌టేబుల్ పెట్టుకుంటారు. నానీ ఇంట్లోకి ప్రవేశించిన టైమ్ నోట్ చేయడం, బిడ్డకు డైపర్ మార్చిన టైమ్, టిఫిన్ పెట్టిన సమయం, పాలుపట్టిన సమయం, చదివించిన పుస్తకాల పేర్లు, లైబ్రరీకి గానీ పార్కుకి గానీ తీసికెళితే అక్కడ చేసిన పనులు క్రమపద్ధతిలో రాస్తారు. నానీ ఒకరోజు ఆలస్యంగా వచ్చినా ముందుగా చెప్పాలి. కొన్ని నగరాల్లో స్పై కెమెరాలు అమర్చుతారట వారికి తెలిమకుండా (కొన్ని చోట్ల చట్టబద్ధంగా వుంది. కొన్ని చోట్ల చట్టబద్ధంగాలేదు). అంతా పిల్లల కోసమే!

ఆరోగ్యం

ఆరోగ్యకరమైన ఆహారమే తీసుకుంటున్నామా!

డాక్టర్ బి.శివకుమార్,
మాజీ డిప్యూటీ డైరెక్టర్,
నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్,
ఫోన్ :9866199096

మీకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండొచ్చు. ఎన్ని కేలరీల శక్తి ఉన్న ఆహారం తీసుకుంటున్నామో కూడా అవగాహన ఉండొచ్చు. అయినా ఇదివరకెన్నడూ గ్లైసిమిక్ ఇండెక్స్ (జిఐ) గురించి మీరు వినివుండకపోవచ్చు. వాస్తవంగా మీకు జిఐ గురించి తెలియకపోతే పలు రోగాలకు హేతువైన అంశాలను దూరంగా ఉంచేందుకు అనుసరించదగిన సులువైన మార్గం మీకు తెలియకుండా పోతుంది.

ఆహారంలో కార్బొహైడ్రేట్స్ శాతాన్ని శాస్త్రీయ పద్ధతిలో నిర్ధారించేందుకు గ్లైసిమిక్ ఇండెక్స్ ప్రక్రియ దోహదపడుతుందని రుజువైంది. మీరు తీసుకునే ఆహారంలో ఏ పదార్థం అత్యంత వేగంగా బ్లడ్‌షుగర్‌శాతం పెరుగుదలకు కారణమౌతుందో సంఖ్యాపరంగా లెక్కించి ఇది సమస్య తీవ్రతను తెలియజేస్తుంది. గ్లైసిమిక్ ఇండెక్స్ అధికంగా ఉండే కార్బొహైడ్రేట్లతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంవల్ల బ్లడ్‌షుగర్ త్వరితగతిన పెరిగే అవకాశముంది. గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే కార్బొహైడ్రేట్లతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా బ్లడ్ షుగర్ నెమ్మదిగా తగ్గే అవకాశముంది.

దీనిలో విశేషమేమిటంటే...

ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో జిఐ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలను ఎంపిక చేసుకోవడం ద్వారా స్థూలకాయం సమస్యను అధిగమించొచ్చు. ఈ స్థూలకాయం సమస్య మధుమేహం, గుండెజబ్బులు పెరగడానికి ప్రధాన హేతువవుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకూ జరిగిన విస్తృత పరిశోధనలు ఏం చెబుతున్నాయంటే జిఐ శాతం తక్కువగా ఉన్న ఆహార పదార్థాలను ఉపయోగించడం వల్ల ఆరోగ్యపరంగా అనేక ప్రయోజనాలు ఉన్నట్లు రుజువైంది. ఈ తరహా ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని నిర్ధారణ అయ్యింది.

జిఐ శాతం తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల ప్రయోజనాలు

1. జిఐ తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల అమితంగా భోజన పదార్థాలు తీసుకోకుండా నిరోధిస్తుంది.
2. ఇన్సులిన్ శాతాన్ని తగ్గిస్తుంది. దీనివల్ల కొవ్వు త్వరగా కరిగిపోయి అతి తక్కువ కొవ్వు మాత్రమే నిలువ ఉండేలా చేస్తుంది.
3. ట్రీగలీసైడ్స్ శాతాన్ని బాగా తగ్గిస్తుంది. ముఖ్యంగా పనికిరాని కొవ్వును తగ్గిస్తుంది.
4. శరీరంలో ఉపయోగపడే కొవ్వు శాతాన్ని పెంచుతుంది.
5. మధుమేహం బారినపడకుండా ఉపయోగపడుతుంది.
6. గుండెజబ్బులు వచ్చే అవకాశాన్ని తగ్గిస్తుంది.
7. రక్తంలో గ్లూకోజ్‌శాతం సమపాళ్లలో ఉండేలా చూస్తుంది.
8. ఎక్కువ సమయం శరీరంలో శక్తి ఉండేలా చూస్తుంది.

ఏ ఆహారం తీసుకోవాలో ఈ ర్యాంకింగ్ ఎలా నిర్ధారిస్తుంది?

ఇక్కడే జిఐ ఉపయోగం తెలుస్తుంది. జిఐ ర్యాంకింగ్‌లో ఆహారాన్ని 0 నుంచి 100 ర్యాంకుల వరకూ లెక్కిస్తారు. మనం తీసుకునే ఆహారం గ్లైసిమిక్ ఇండెక్స్ ప్రకారం 55 లేదా అంతకన్నా తక్కువగా ఉన్నట్టయితే జిఐ తక్కువగా ఉన్న ఆహారంగా చెప్పుకోవచ్చు. ఇది అనుకూలమైన ఆహారం. ఇండెక్స్‌లో 56 నుంచి 69 వరకూ ఉన్న ఆహారమైతే అది మధ్యస్థం గల జిఐ ఆహారంగా, ఆమోదయోగ్యమైనదిగా పరిగణించవచ్చు. ఇండెక్స్‌లో 70 లేదా అంతకన్నా ఎక్కువ చూపినట్టయితే అటువంటి ఆహారాన్ని అత్యధిక జిఐ గల ఆహారంగా ఉపయోగించకూడని ఆహారంగా పరిగణించాలి.

అతి తక్కువ జిఐ గల ఆహారం (అనుకూలమైంది) జిఐ-55

ఉడికించిన బీన్స్, లెంటిల్స్, బఠానీలు, ఫ్రూట్ బ్రెడ్, నూడిల్స్.

మధ్యస్థం గల జిఐ ఆహారం (ఆమోదయోగ్యమైనవి) జిఐ 55-70

బాసుమతి బియ్యం, అరటిపళ్లు, దంపుడు ఓట్లు, శీతల పానీయాలు, తీపి జొన్నలు, పైనాపిల్ పళ్లు.

అత్యధికంగా జిఐ ఉండే ఆహార పదార్థాలు (ఉపయోగించకూడనివి) జిఐ 70 లేదా అంతకన్నా ఎక్కువగా ఉండేవి

రొట్టెలు, బంగాళా దుంపలు, కార్న్‌ఫ్లేక్స్, తేనె, తెల్లటి బియ్యం.

అయితే దీన్ని ప్రాథమిక సూత్రంగానే పరిగణించాలి. ఎందుకంటే జిఐ శాతం అధికంగా ఉండే ఆహార పదార్థాలను దూరంగా ఉంచాలి. జిఐ శాతం అధికంగా ఉండే ఆహార పదార్థాలు కొన్నింటిలో ఎక్కువ పౌష్టికాహార విలువలు ఉండొచ్చు. అవి దీర్ఘకాలికంగా శరీరాన్ని శక్తివంతంగా నిలిపివుంచేందుకు ఉపయోగపడొచ్చు. ముఖ్యంగా మధుమేహ వ్యాధితో బాధపడే హైపోగ్లేసిమియా వ్యాధిగ్రస్తులకు ఇవి ప్రయోజనం చేకూర్చవచ్చు. ఇందులో సులువైన సూత్రమేమిటంటే అత్యధికంగా జిఐ శాతం ఉండే ఆహారాన్ని తక్కువ మోతాదులో తీసుకోవడం, తక్కువ జిఐ ఉండే కార్బొహైడ్రేట్లతో కలిపి తీసుకోవడం చేస్తుండాలి.

ఆహారంలో జిఐ శాతం పెరగడానికి, తగ్గడానికి కారణమైన అంశాలు

ఆహారాన్ని ఉడికించటం వల్ల, ప్రాసెసింగ్ చేయడంవల్ల జిఐ శాతం పెరుగుతుంది. ఫైబర్‌శాతం ఎక్కువ ఉంటే తక్కువ జిఐ ఉన్నట్టు లెక్క. స్టౌరెన్ అంటే... ఎక్కువ అమలైజ్ ఉంటే తక్కువ జిఐ ఉన్నట్టు. ఫ్రక్టోజ్ ఎక్కువ పండ్లలో కనిపిస్తుంది, జిఐ శాతాన్ని తగ్గిస్తుంది.

గ్లైసిమిక్ ఇండెక్స్ ప్రధానంగా స్థూలకాయం రాకుండా జాగ్రత్తపడేందుకు, గుండెజబ్బులు రాకుండా నిరోధించేందుకు ఉపయోగపడుతుంది. రానున్న రోజుల్లో జిఐ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలి. అవి మానవాళి ఆరోగ్యంపై కీలక భూమికను పోషిస్తాయని స్పష్టమౌతుంది.

కట్నం అడగలేదంటే వినరే!

ప్లీడర్ గారూ! నాదో సమస్య. ఎంతో ఇష్టపడి చేసుకున్న భార్య నేను కట్నం అడిగినట్లుగా కేసు పెట్టింది. తను ఇంట్లో ఏరకమైన పని చేయకపోయినా మా అమ్మగారే చేస్తుంటుంది. నేను చెప్పి చూసినా ఫలితం లేకపోవడంతో ఊరుకున్నాను. అడిగినది కాదనకుండా అన్నీ సమకూర్చాను. అయినా మేం ఎంత చెప్పినా వినకుండా కేసు పెట్టింది. ప్రస్తుతం నేనూ మా అమ్మా ఉంటున్నాం. మంచితనానికి పోతే మాకు ఎదురైన సమస్య ఇది. కుటుంబ సమస్యలతో చచ్చిపోవాలనిపిస్తోంది. మార్గం తెలుపగలరు.

మాధవరావు, వికారాబాద్.

చావు సమస్యలకు పరిష్కారం కాదు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. ఆలోచిస్తేగానీ అవగతమవదు. అందుకే పెళ్లికి ముందే అన్నీ చూసి తగిన జత అనుకుంటేనే చేసుకోవాలి. మనస్పర్ధలు రాకుండా చూసుకోవాలి. పెళ్ళి నూరేళ్లపంట అంటారు. ప్రేమను పెంపొందించలేకపోతే ఇలాంటివి విపరీతంగా కనిపిస్తాయి. తనదే తప్పు, మీది ఒప్పు అనుకోవద్దు. విషయం అర్థమయ్యేటట్లు చెప్పుకుని సర్దుకుపోవాలి. మీ భార్య మీకు కావాలి అని కోర్టులో కేసు వేయండి. కోర్టువారు కౌన్సిలింగ్ జరిపితే ఏమైనా మార్పు రావచ్చు. పెద్ద మనుష్యుల ద్వారా కూడా మరో ప్రయత్నం చేయండి. లేదంటే ఉన్న కేసు విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుంది.

జి.ఎల్. నరసింహారావు
హైకోర్టు న్యాయవాది.
9848994240

పదేళ్ల తర్వాత భూమి తగ్గిందంటే ఎలా?

మాదో చిన్న సమస్య. మాకున్న రెండెకరాల భూమి నుండి అక్కర నిమిత్తం 80 సెంట్లు పక్కవాళ్లకు అమ్మాం. ఇది జరిగి 10 సంవత్సరాలయ్యింది. అతడికి అప్పుడే కొలిచి ఇచ్చాము. పదేళ్ల తర్వాత ఇప్పుడు భూమి తక్కువ వుందని కొలిచి ఇవ్వాలని పట్టుపడుతున్నాడు. ఆనాడే కొలిచి ఇచ్చాం. మళ్లీ ఎందుకు కొలిచిస్తాం, మేం ఇవ్వం అంటున్నాం. ఈనాడు రేటు పెరిగింది. ఇప్పటి రేటు ఇస్తే కొలిచిస్తామని చెపుతున్నాం. మళ్లీ మేం కొలిచి ఇవ్వాల్సిన అవసరం ఉందా? తెలుపగలరు.

మహ్మద్ జావేద్ పాషా, కర్నూలు.

పదేళ్లక్రితం కొలిచామంటున్నారు. అప్పుడు గట్టురాళ్లు పాతి ఉంటాయి కావున అతడికి అభ్యంతరం ఉంటే అతడినే కొలుచుకోమని చెప్పండి. అతడికి అనుమానం ఉంటే ప్రభుత్వ సర్వేయర్ ఎంఆర్వో ఆఫీసులో ఉంటారు, అతడి ద్వారా కొలిపించుకోమనండి. మీరు మాత్రమే కొలిచివ్వాల్సిన పనిలేదు. అతడు కోర్టుకెళ్లికూడా తక్కువ ఉందనిపిస్తే కొలిపించుకోవచ్చు. మీరు మాత్రం సవ్యంగా కొలిచి ఇస్తే అభ్యంతరం చెప్పాల్సిన పనిలేదుకదా. అతడి ఖర్చులు పెట్టుకుని అతడు కొలుచుకుంటే మరేం అభ్యంతరం మీకు. అమ్మగా మిగిలిన భూమి ఎకరం ఇరవై సెంట్లు ఉంచుకుంటే మిగతాది వారిదవుతుంది కదా. ఇప్పుడు కొలిపించుకున్నంత మాత్రాన ఈ రోజు రేటు కట్టమనడం భావ్యం కాదు.

మా ఇళ్లు కూల్చడం ఏం న్యాయం?

నేను 8వ తరగతి చదువుతున్నాను. ప్రజాశక్తి పుస్తకంలో మీ న్యాయ సలహాలు అప్పుడప్పుడు చదువుతాను. ఇప్పుడు నేను చెప్పబోయే సమస్య మా ఒక్కరిది కాదు. మా బస్తీ అందరిదీ. మా నాన్నగారు పుట్టినప్పుడే మా తాతగారు కట్టుకున్న ఇల్లు నాంపల్లి గాంధీభవన్ పక్కన బీంరావు బాడ బస్తీలో ఉంది. మా నాన్నగారు అటెండర్ ఉద్యోగి. పార్టీ ఆఫీసు కట్టించుకుని మమ్మల్ని ఖాళీ చేయమని అధికారులు వస్తే మేమంతా ప్రతిఘటించాము. దాంతో అధికారులు కొద్దిరోజులుండి మళ్లీ మళ్లీ రావడంతో మా బస్తీ వాళ్లందరూ కలిసి కోర్టులో కేసు వేశారు. మమ్మల్ని కదిలించవద్దని న్యాయస్థానాలు చెప్పినాయట. కోర్టు ఆర్డరు ఉన్నా ఓ రాత్రికి రాత్రి బుల్డోజర్లు, ట్రాక్టర్లు తీసుకొచ్చి పోలీసు బలంతో నేల కూల్చారు. వాళ్లని కోర్టులు ఏమీ చేయలేవా? మాకు న్యాయం జరగదా? మేం వేరే చోటికి వెళ్లాల్సిందేనా? దయచేసి తెలుపగలరు. ఆతృతతో మా బస్తీ వాసులమందరం ఈ ఉత్తరం రాస్తున్నాం.

రవి, చిన్నా, నాని, శేఖర్,
బీంరావ్‌బాడ, హైదరాబాద్.

మీ సమస్య బాధతో కూడుకున్నది. ప్రభుత్వాలు, ప్రజలకోసం, ప్రజలచే ఎన్నుకోబడ్డ కొంతమంది ప్రజల సమూహం అని మన రాజ్యాంగం చెబుతుంది. ప్రజా సంక్షేమం చూడాల్సిన ప్రభుత్వాలు నేడు ప్రభుత్వ భూములు అమ్ముకుంటున్నాయి. అడిగినా సమాధానం ఉండదు. తాతలనాటి నుండి ఇళ్లు కట్టుకుని ఉంటున్న ఇళ్లను కూడా ప్రభుత్వ భూమి అని నేల మట్టం చేసి ప్రభుత్వావసరాలకి తీసుకుంటున్నారు.

ప్రజా సంక్షేమం కోసం స్వంత భూమిని తీసుకునే హక్కు ప్రభుత్వానికుందని న్యాయస్థానాలు విధాన పరమైన నిర్ణయాల్లో జోక్యం చేసుకోదని ఎన్నో తీర్పులిచ్చింది.

ఆ సాకుతో అవసరం ఉన్నా లేకున్నా రైతు భూములు, పేదల భూములు, పంటలకనువైన భూముల్ని సైతం తక్కువ ఖరీదుకు తీసుకుని ప్రజల్ని భూమిలేని పేదలుగా మారుస్తోంది. పది రూపాయలకు, వంద రూపాయలకు రెండు రోజులు ఎదురు చూసే సామాన్య రైతు, కూలి జనాలకు రెండు మూడు లక్షలు వస్తే అవి వెంటనే ఖర్చు అయిపోగా భూమిపోయి, డబ్బుపోయి పనికోసం కూలీలుగా తయారయ్యారు. ఇదీ మన సంక్షేమ ప్రభుత్వాల తీరు. దీన్ని తప్పుపట్టడానికి, మాట్లాడటానికి ఎవ్వరికీ హక్కులేకుండా ఉంటుంది. అది ఎక్కడో మారుమూల జరిగే తంతు. కానీ మీ సమస్య నగరం నడిబొడ్డున జరిగింది. రాజకీయ నాయకులు తమ ఆఫీసుకోసం రాత్రికి రాత్రి ఇల్లు ఒళ్లు గుల్ల చేయడం దారుణమే. కోర్టు ఉత్తర్వులున్నా ప్రభుత్వాధికారులు లెక్కచేయట్లేదు. కారణం కోర్టు ధిక్కారం చేసి కూడా తప్పించుకోవచ్చనే దీమానే. కోర్టులు కూడా ఆర్డర్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాయి. దీన్ని ఉల్లంఘిస్తున్న ప్రభుత్వాలను తప్పుపట్టి మొట్టికాయలు వేస్తే తప్పక దారికొస్తాయి. కానీ నేడు కోర్టులు కూడా ఆపని చేయడంలేదు.

మీ సమస్య చాలా జఠిలమైనది. కోర్టులో నడుస్తోంది కావున మీ పెద్దలు వారి న్యాయవాదుల ద్వారా పరిశీలిస్తారు. మీరు ఇదే ఉత్తరాన్ని కోర్టువారికి కూడా రాసి చూడండి. కోర్టు ప్రతిస్పందించి తగు న్యాయం చేయవచ్చు.

కవిత్వమ్

పోరుగల్లు

- బడుగు భాస్కర్ జోగేష్

ఉలి దెబ్బకు
గిరి మృదువైంది
శిల్పి తపనకు పాషాణం
తీగై సరాగాలు పలికింది
చెక్కాలే కానీ రాయి
వేయి స్తంభాలౌతుంది
కైజారు చేజారింది
రాజ్యమూ నేల చేరింది

శిల్పోకదు శిలాతోరణమై సజీవంగా...
స్వప్నం విచ్చిన్నమౌతూనే ఉంది
శిల్పి నెత్తురు ఒలుకుతూనే ఉంది
నేలరాలుతున్న పుష్ప రుధిర విలాపం
పుష్పించే మోదుగు పూల
పురిటి పరిమళం
పరివ్యాప్తమౌతోంది
మగతగా మేల్కొనే పల్లె
పత్తిలా నవ్వే రైతుకై
స్వాప్నిక శిల్పుల
పునరపి జననం



వృద్ధాప్యం

- తమ్మెర రాధిక

వృద్ధాప్యం ఛిద్రమైంది
చెట్టుకు చిక్కుకున్న గాలి పటంలా...
కొమ్మల్ని నరికినా రాదు,
దారుల్ని తప్పించినా రాదు,
నిండుపటం... సంపూర్ణ జీవితం
నిన్నటిదాకా ఎగిరింది నిర్మలాకాశంలో
జీవితంమీద తెరలు కమ్మే రోజొకటొస్తుందనీ
తనకోసం...
ముళ్ల కంపలూ - మోడు వృక్షాలూ
కాచుకూర్చోవచ్చనీ గుర్తించినట్టు లేక!
సత్తువలేని తనం ఆలోచనల్లో ఉంది

చిత్తు సత్తు అసత్తు అంతా పుస్తక భాషే!
విష్ఫులింగాలు ఎక్కడ ఉన్నాయి?
రక్తం మరిగినప్పుడు,
ఈ లింగోద్భవాలన్నీ పటిమను కోల్పోతాయి.
అవమానపు జ్వాలలు గుండెను కార్చిచ్చులా
ఆవరించి
అనుభూతులన్నింటినీ అడవి జంతువుల్లా
కాల్చివేస్తే
ప్రకృతైతే వానతో స్వాంతన పరుస్తుంది.
తిరిగి
వసంతాన్ని పుడమిపై చిత్రీకరిస్తుంది
మరి
జీవికకే ఒక్కసారి చిగిర్చే వసంతం
గుండె బండల మీద ఎలా పచ్చబడుతుంది?
రక్తం ఇంకిపోయిన మోడు మనిషి
మళ్లీ మళ్లీ జీవించే అవకాశం లేక
వాలే పొద్దులో రాలిపోతున్నాడు.

అంకెల ప్రపంచం

- ఆర్. రామకృష్ణ

ఒక ఇల్లు కట్టుకున్నామా లేదా!
ఓకే
రెండు బళ్లు కొన్నామా లేదా!
ఓకే
మూడు పూటలా తిన్నామా లేదా!
ఓకే
నాలుగు రాళ్లు వెనకేశామా లేదా!
ఓకే
ఐదు నక్షత్రాల హోటల్లో వారాంతాల్ని
గడిపామా లేదా!
ఓకే
ఆరేళ్లకి ఫిక్స్ చేశామా లేదా!

ఓకే
ఏడు వారాల నగలు కూర్చుకున్నామా లేదా!
ఓకే
ఎనిమిది పదుల వయసు దాటగలమా లేదా!
ఓకే
తొమ్మిది ప్రాంతాలు తిరిగొచ్చామా లేదా!
ఓకే
పదిమంది మేలు కోరామా!
ఛ... ఛ... వీడెవడండీ బాబు
ఉత్త పనికిమాలిన వాడిలా ఉన్నాడు.



ఆధునిక భాషాశాస్త్రం
వెల : 300/-,
పేజీలు :419,
ప్రతులకు : శ్రీమతి వి. పార్వతమ్మ
4-39-12/3,
మునిసిఫ్ వారి వీధి,
పెద వాల్తేరు,
విశాఖపట్నం.

స్వీకారం

పాటల బాటసారిగా...
డా॥ గోపు లింగారెడ్డి
వెల : 50/-, పేజీలు : 87,
ప్రతులకు :
డా॥ గోపు లింగారెడ్డి
#7-1-249,
మంకమ్మ తోట,
కరీంనగర్.

కొత్త పుస్తకాలు

ప్రజల మనిషి పురుషోత్తమ రాజు

ఆంధ్రప్రదేశ్ తంతి - తపాలా కార్మికోద్యమ చరిత్రలో కీలక పాత్ర పోషించిన కామ్రేడ్ పి. పురుషోత్తమరాజు కార్మికనేతగా, శ్రామిక వర్గ మేధావిగా, ట్రేడ్ యూనియన్ నాయకుడిగా ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించుకొన్నారు. 26-12-1932న గుంటూరు జిల్లా అమరావతి మండలం యండ్రాయి గ్రామంలో శోభనాద్రి రాజు, రామ శేషమ్మలకు కామ్రేడ్ పి. పురుషోత్తమరాజు జన్మించారు. 1956లో తంతి - తపాలా శాఖలో ప్రవేశించారు. భారత దేశంలో బలీయంగా ఉన్న వామపక్ష భావాలకు ఆకర్షితుడై ఉద్యోగంలో చేరిన తర్వాత కార్మికవర్గ ప్రయోజనాలకోసం అవిరళ కృషి చేశారు. తంతి తాపాలా ఉద్యమాలలో, పోరాటాలలో అగ్రభాగాన నిలిచి న్యాయకత్వం వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. 1960 జులై 10 నుండి జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల నిరవధిక సమ్మెలో గుంటూరు జిల్లాలో పాల్గొన్న ఐదుగురిలో ఆయన ఒకరు. కనీస వేతన డిమాండ్లకోసం 1968 సెప్టెంబర్ 19న జరిగిన సమ్మెకు న్యాయకత్వం వహించారు. 1974 చారిత్రాత్మక రైల్వే సమ్మెకు సంఘీభావంగా తంతి- తపాలా కార్మికులు కూడా సమ్మెలో పాల్గొనేటట్లు ఆర్గనైజ్ చేశారు. 1968 రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పెన్‌డౌన్ సమ్మె (9రోజులు) అధికార యంత్రాంగాన్ని బెంబేలెత్తించింది. ఆ సందర్భంలో తనను ఉద్యోగంలో నుండి తొలగించినా తొణకని ఆశయ నిబద్ధత ఆయనది. ఉద్యోగం కోసం క్షమాపణ చెప్పకుండా కార్మిక వర్గం వైపు నిలబడి తుదివరకూ పోరాటాలు సాగించిన గొప్ప శ్రామికోద్యమ నేత పురుషోత్తమరాజు. ఉద్యోగుల సమస్యలు మొత్తం సమాజంలో ప్రజల సమస్యలతో ముడిపడి ఉన్నాయని, వీటికి పరిష్కారం సోషలిస్ట్ వ్యవస్థలోనే సాధ్యమని విశ్వసించి ఆ వ్యవస్థకోసం అనేక పోరాటాలు సాగించి 28-10-2003న అమరులైన పురుషోత్తమ రాజు గొప్ప శ్రామికోద్యమ నేత. పురుషోత్తమరాజు గారి రచనలను ఈ గ్రంథంలో ముద్రించారు. కేంద్ర రాష్ట్ర బడ్జెట్లను విశ్లేషిస్తూ వ్యాసాలు, పే కమీషన్ల మీద వ్యాసాలు, ప్రపంచీకరణ, నూతన ఆర్థిక విధానాలమీద విశ్లేషణలు సామ్రాజ్యవాద సంక్షోభంలో నుండి ప్రపంచీకరణ పుట్టుక, అంతర్జాతీయ ఒప్పందాలు, ద్రవ్య సంస్థల పనితీరు బాగున్నాయి. తెలంగాణా ప్రజలు మరోసారి మోసపోరు (పేజీ292), స్వదేశీ ముసుగులో దళారీ పాలక వర్గాల సామ్రాజ్యవాద శక్తుల దోపిడీ, మరింత తీవ్రం చేసే బి.జె.పి. న్యాయకత్వంలోని సంకీర్ణ ప్రభుత్వ బడ్జెట్ (1998-99) (పేజీ247), అప్పుల ఊబిలోకి నెడుతున్న రాష్ట్ర బడ్జెట్ (1994-95), (పేజీ247), గాట్ ఒప్పందాలు (పేజీ102), ఆర్థిక వ్యవస్థ సంస్కరణలు, - హైతీ అందిస్తున్న గుణపాఠాలు (పేజీ172) లాంటి వ్యాసాలు చదివితే చరిత్ర అధ్యయన విద్యార్థులకు, చరిత్ర అధ్యయనవాదులకు, వామపక్ష ట్రేడ్ యూనియన్ కార్యకర్తలకు...అనేక అంశాలు అవగతం అవుతాయి. విప్లవ పార్టీల మూసలోనే రాజుగారు సి.పి.ఎం.పైనా (పేజీ39) విమర్శలు రాశారు. బలమైన శ్రామికవర్గ ఉద్యమాన్ని నిర్మించే ప్రధాన విప్లవ పక్షంపై నిందలు నిలబడవు కదా? అదేపేజీలో రెండవ పేరాలో యు.పి, రాజస్థాన్‌లలో పోరాడినట్లు వారే రాసుకున్నారు కదా! కమ్యూనిస్టు ఉద్యమ కార్యకర్తలకు, అధ్యయనవాదులకు ఓ మంచి పుస్తకంగా నిలుస్తుంది గ్రంథం.



ప్రజల మనిషి పురుషోత్తమ రాజు
(రచనలు మొదటిభాగం)
వెల: 40/-,
పేజీలు: 294,
402, కీర్తి టవర్స్ - 5/2, చంద్రమౌళి నగర్,
గుంటూరు, 522007.
మైత్రి బుక్‌హౌస్, దిశ పుస్తక కేంద్రం, సహచర బుక్ మార్క్
మణి బుక్‌స్టాల్ - (నెల్లూరు).

తంగిరాల చక్రవర్తి

పాల్కురికి సోమన సాహితీ వైజయంతి
డా॥ శంకరమంచి శ్యాంప్రసాద్
వెల : 40/-, పేజీలు :96,
ప్రతులకు :ఓం నమ:శివాయ
సాహితీ సాంస్కృతిక పరిషత్తు
ప్లాటునెం.362, చంద్రగిరి కాలనీ,
సఫిల్ గూడ,
రామకృష్ణాపురం నలందా హై స్కూల్
దగ్గర, సికింద్రాబాద్.

స్వీకారం

మహారథి ముచ్చట్లు
త్రిపురనేని మహారథి
వెల : 60/-, పేజీలు : 99,
ప్రతులకు : విశాలాంధ్ర అన్ని
బ్రాంచీల్లో,
నవోదయ బుక్ హౌస్,
హైదరాబాద్.
ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచీల్లో



వైకల్యం ఓడిపోయింది

వైకల్యం... ఎంత బాధాకరమైనదో, భయంకరమైనదో అది వున్నవారికి మాత్రమే పూర్తి స్థాయిలో అర్థమౌతుంది. ఇతరులకు దాని తీవ్రత గురించి నూటికి నూరు శాతం అర్థంకాదన్న విషయాన్ని ఒప్పకొనితీరాలి. మరి వైకల్యం తాలూకు బాధ అలాంటిది. కానీ కొందరు వుంటారండోయ్! వైకల్యాన్ని ఏమాత్రం లెక్కచేయరు. ధైర్యంగా ఎదిరిస్తారు. దాన్ని ఓడిస్తారు. విజయగర్వంతో చిరునవ్వులు చిందిస్తారు. 'ఏంటీ...వీళ్లా ఈ పని చేసిందీ...?' అనిపించేలా సాహసకృత్యాలు చేస్తుంటారు. ఇక్కడ చూశారుగా. వీరిద్దరికీ చేతులు లేవు. అలాగని వారు కుమిలిపోలేదు. అన్ని అవయవాలూ లక్షణంగా వున్నవారిచేతే ఔరా అనిపించారు. ఈ అమెరికా అమ్మాయి పేరు జెస్సికా కాక్స్. తనకు పాతికేళ్లు. బాధాకరమైన విషయం ఏంటంటే... ఆమెకు పుట్టుకతోనే చేతులు లేవు. అయితేనేం! అసాధ్యం అన్న పదమంటే ఆమెకు పరమ అసహ్యం. దానికి నిదర్శనమే ఆమె ఇటీవల సంపాదించిన పైలట్ సర్టిఫికెట్. చూశారుగా కారు కూడా కాళ్లతోనే ఎలా నడిపేస్తోందో...!

ఇంక పోలీసులతో మాట్లాడుతున్న చైనా అబ్బాయి సంగతి చూద్దాం. అతని పేరు జింగ్ షెన్. ఓసారి ఫ్యాక్టరీలో జరిగిన దుర్ఘటనలో అతని రెండు చేతులూ పోయాయి. అయితేనేం ఏమాత్రం బెంగపడలేదు. కారు నడపటంతోసహా తన పనులు తనే చేసుకోవాలనుకున్నాడు. పట్టుదలతో సాధించాడు కూడా. కాళ్లతోనే కారు నడుపుతూ ఓసారి పోలీసులకు దొరికిపోయాడు. అయితే అతణ్ణి చూసి ఆశ్చర్యపోవడం పోలీసుల వంతైంది. జింగ్ మామూలు వారికంటే ఎంతో నైపుణ్యంతో కారు నడిపేస్తున్నాడు మరి. అప్పటి ఫొటోలే ఇవి.

ఇప్పుడేమంటారు! వీరి పట్టుదల ముందు వైకల్యం ఓడిపోయిందనా!

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్టుకార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్

కలంస్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం. 1,
అశోక్‌నగర్, హైదరాబాద్.

పేరు: ఎస్. సౌజన్య
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం
లక్ష్యం: ఇంజనీర్ కావటం
హాబీలు: పుస్తకాలు చదవటం
చిరునామా: ఎస్. సౌజన్య
డాటరాఫ్ : మనోహర్
మిరుదొడ్డి,
మెదక్.

పేరు: పి. రాజు
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం
లక్ష్యం: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావటం
హాబీలు: బొమ్మలు గీయటం, చదవటం
చిరునామా: పి. రాజు
సన్నాఫ్ : పరశురాములు
మిరుదొడ్డి (గ్రా), మిరుదొడ్డి (మం),
మెదక్.

పేరు: ఎస్. ప్రశాంత్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం
లక్ష్యం: ఇంజనీర్ కావడం
హాబీలు: ఆటలాడడం
చిరునామా: ఎస్. ప్రశాంత్
సన్నాఫ్ : ఎస్. పరశురాములు
మిరుదొడ్డి (గ్రామం),
మెదక్.

పేరు: ఎన్. ప్రియాంక
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం
లక్ష్యం: ఇంజనీర్ కావటం
హాబీలు: పుస్తకాలు చదవటం
చిరునామా: ఎన్. ప్రియాంక
డాటరాఫ్ : ఎన్. రాజమౌళి
మిరుదొడ్డి (గ్రా), మిరుదొడ్డి (మం),
మెదక్.

పేరు: ఎన్. నవనీత
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం,
లక్ష్యం : ఇంజనీర్ కావడం.
హాబీలు: పుస్తకాలు చదవటం
చిరునామా: ఎన్. నవనీత
డాటరాఫ్ : మోహన్ రెడ్డి
మిరుదొడ్డి (గ్రామం),
మిరుదొడ్డి (మ), మెదక్.

పేరు: కె. ప్రవకాకర్
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం
లక్ష్యం: మంచి ఉద్యోగం
హాబీలు: చదవడం
చిరునామా: కె. ప్రవకాకర్
సన్నాఫ్ : కె. సురేష్
చిట్టాపూర్ (గ్రా),
దుబ్బాక (మం),
మెదక్.

పేరు: దుండిగల్ల సౌజన్య
చదువు: 10వ తరగతి
వయస్సు: 15 సం॥
స్కూలు: విజ్ఞాన భారతి విద్యాలయం
లక్ష్యం : డాక్టర్ కావడం
హాబీలు: చదవటం
చిరునామా: దుండిగల్ల సౌజన్య
డాటరాఫ్ : డి. లింగము
మిరుదొడ్డి(గ్రా), మిరుదొడ్డి (మండలం), మెదక్.